

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలో రైతులే తమ సొంత డబ్బుతో రోడ్లు బాగుచేసుకుంటున్నారంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా? రైతుల విరాళాలతో సేకరించిన రూ.60 వేలతో లింగా-క్రిష్టంగారి పల్లె రోడ్డుకు మరమ్మతులు చేపట్టడం బాధాకరం. ప్రభుత్వం రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో సొంత ఖర్చుతో రైతులే రోడ్డు బాగుచేసుకోవాల్సి రావడం దురదృష్టకరం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# ఎన్నికలకు టీడీపీ సిద్ధం

## అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం



- ఎంత త్వరగా ఎన్నికలు వస్తే అంత త్వరగా రాష్ట్రానికి పట్టిన వైసీపీ ప్రభుత్వ శని వదులుతుంది
- డెయిరీలు తెరిపిస్తామని అని నాడు చెప్పి.... నేడు రాష్ట్ర ప్రజల ఆస్తులు అమూల్‌కు కట్టబెట్టారు
- బాంబులకే భయపడని కుటుంబం మాది.... యువగళంపై కోడిగుడ్లకు భయపడతామా?
- టీడీపీ అధినేత చంద్రబాబు
- ప్రొద్దుటూరు నుండి పార్టీలోకి భారీగా చేరికలు

- వివరాలు 4వ పేజీలో..



## వైసీపీ నేతల అరాచకాలకు అంతే లేదా?

- అచ్చెన్న ఆగ్రహం

వివరాలు 3 పేజీలో..

# దున్నపోతు ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చింది!

- యానాదుల సంక్షేమానికి సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి అమలుచేస్తాం
- యానాదుల పొట్టగొట్టే జి.ఓ.217 ను రద్దుచేస్తాం
- యానాదులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్



6

## ధర్మవరం చేనేతల జోలికి వస్తే ఊరుకోం



## గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఈ వార్త అంకితం

చంద్రబాబునాయుడు చురకలు



అమరావతి: ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో రైతులు తమ సొంత డబ్బుతో రోడ్లు బాగుచేసుకున్న వార్తపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రైతుల విరాళాలతో సేకరించిన రూ.60 వేలతో లింగాల- క్రిష్టంగారి పల్లె రోడ్డుకు మరమ్మతులు చేసుకున్నారని పత్రికల్లో వచ్చిన వార్తను చంద్రబాబు ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ప్రభుత్వం రోడ్డు పనులు పూర్తి చేయక పోవడంతో సొంత ఖర్చుతో రోడ్డు బాగుచేసుకున్న స్థానిక ప్రజలు అంటూ.. పులివెందుల ఎమ్మెల్యే, గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఈ వార్త అంకితం అంటూ ట్వీట్ చేశారు.

## కపట సాక్షి

## అపరిచితుడి అసలు రూపం



11

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1950.3 కి.మీ. | 7-7-2023 నడిచిన దూరం: 17.1 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం



## చిత్తూరు జిల్లాకు చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి
# పీసీ స్వామి టీడీపీలో చేరిక

అమరావతి: ఎస్పీజీ కమాండెడ్‌గా పనిచేసిన, చిత్తూరు జిల్లాకు చెందిన పోలీసు అధికారి పీసీ స్వామి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం పార్టీతీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు చంద్ర బాబు తెలుగుదేశంపార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్పీజీ విభాగంలో కమాండెంట్‌గా స్వామి 8 మంది ప్రధాన మంత్రుల రక్షణ బాధ్యతల్లో పాలు పంచుకున్నారు. 33 ఏళ్ల సర్వీస్ తరువాత స్వామి పదవీ విర మణ చేశారు. చంద్రబాబు నాయుడి విజన్ ను, ఆయన పాలనను అభిమానించే స్వామి... నేడు పార్టీలో చేరారు. చంద్రబాబు ఏ బాధ్యతలు ఇచ్చినా పార్టీకి సేవ లందిస్తానని తెలియజేశారు. పీసీ స్వామితో పాటు విశ్రాంత రోడ్లు భవనాలు ఇంజనీర్ జీవి.కృష్ణయ్య కూడా తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ చేరిక సమావే శంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురా సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర సంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, వెదురుకుప్పం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పీ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల అరాచకాలకు అంతే లేదా?

### కూరగాయల వ్యాపారులపై కళ్లం హరికృష్ణారెడ్డి కారుతో జీభత్సం సృష్టించడం అమానుషం

### - అచ్చెన్న ఆగ్రహం



అమరావతి: రాష్ట్రంలో వైసీపీ నేతల అరాచకాల కు అంతేలేకుండా పోయిందని టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని శుక్రవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తంచేశారు. కంతేరులో దళితులపై దాడి ఘటన మరువక ముందే వైసీపీ యువజన విభాగం నాయకుడు కళ్లం హరికృష్ణారెడ్డి మరోసారి గుంటూరులో బీభత్సం సృష్టించారన్నారు. గురువారం అర్ధరాత్రి గుంటూరు మార్కెట్ సెంటర్‌లో కూరగాయల వ్యాపారులను తన స్కార్పియో వాహనంతో కళ్లం హరికృష్ణారెడ్డి గాయపర్చడం అమానుషమన్నారు. ఈ ఘట నలో ఇద్దరికి గాయాలయ్యాయి. వేగంగా దూసుకువచ్చిన అతడి కారు కూర గాయల వ్యాపారులపైకి వచ్చింది.ఇంతటి దారుణానికి పాల్పడినప్పటికీ అతడి పై కేసునమోదు చేయకపోవడం జగన్‌రెడ్డి రాక్షసపాలనకు నిదర్శనం. తక్షణ మే అతడిని అరెస్ట్‌చేసి బాధితులకు న్యాయం చేయాలి. మరోవైపు అమ రావతి లోనూ టీడీపీ కార్యకర్త సంజయ్, ఆయన సతీమణిపై వైసీపీ నేతలు దాడికి



పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇంటిలో నిద్రిస్తున్న సంజయ్‌పై దాడి చేయడం పిరికి పందచర్య. తమ అక్ర మాలను, అవినీతిని ప్రశ్నిస్తున్న వారిపై వైసీపీ గూండాలు దాడులకు తెగబడుతున్నాయి.వీరి ఆగ డాలకు వచ్చే ఎన్నికల్లో ముగింపు తప్పదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# ధర్మవరం చేనేతల జోలికి వస్తే ఊరుకోం



**పట్టుచీరలు అప్పుగా ఇచ్చి డబ్బు అడిగితే.. దాడి చేస్తారా**

**దీని వెనుక ఎవరున్నా కఠినంగా శిక్షించాలి**

**విజయవాడ ఘటనపై తీవ్రంగా స్పందించిన పరిటాల శ్రీరామ్(అమెరికా నుంచి ఫోన్ చేసి)**

ధర్మవరం/అమెరికా (చైతన్యరథం) : ధర్మవరంలో చేనేత కార్మికుల జోలికి కానీ.. వ్యాపారుల జోలికి కానీ వస్తే.. ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర స్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ వాడలో వస్త్ర వ్యాపారి, వైసీపీ నేత, అలయ సిల్క్స్ అధినేత అవినాష్ ధర్మ వరం చేనేత వ్యాపారులపై చేసిన దాడి చేసిన ఘటనపై శ్రీరామ్ స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఫోన్ ద్వారా ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి చీరలు విక్రయిస్తుంటారని.. ఈ క్రమం లో మీకు కేవలం నమ్మకం మీద లక్షల రూపాయలు విలువ చేసే చీరలు ఇస్తే.. ఇలా దాడులు చేస్తారా అంటూ మండి పడ్డారు. ఇచ్చిన డబ్బు ఇవ్వమంటే.. అమాయకుల్ని చేసి దాడులకు పాల్ప డటం దుర్మార్గమన్నారు. దాడి చేసిన అవినాష్ వైసీపీ నేతగా చెబుతున్నారని.. ఆయన ఏ పార్టీ వాడైనా సరే కఠినంగా శిక్షించాలని శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే ముడిసరకు ధరలు పెరిగి పోయి.. పవర్ లూమ్స్ వచ్చి చేనేత వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. ఈ క్రమం లో నష్టాలు భరించి.. లక్షలు పెట్టుబడి పెట్టి చీరల వ్యాపారులు వ్యాపారాలు చేస్తున్నారన్నారు. నమ్మకంగా అప్పులు ఇచ్చిన వ్యాపారులపై ఇలా దాడులు చేసే సంస్కృతి గతంలో ఎప్పుడూ లేదన్నారు. ఎక్కడో షాపింగ్‌మాల్స్‌లో ఇలా వ్యాపా రం చేసుకునే వారికి ఒక చీర తయారు కావాలంటే దాని వెనుక ఎంత మంది కష్టం ఉందో తెలుసా అని నిలదీశారు. అప్పుగా చీరలు ఇచ్చిన పాపానికి ఇంత ఘోరంగా అవమానిస్తారా.. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలకు ఇది పరాకాష్ట అన్నారు. సదరు వైసీపీ నేత అవినాష్ ఇంకా చాలా మందికి అప్పు ఉన్నట్టు తెలుస్తోందని.. వారందరికీ డబ్బు తిరిగి ఇచ్చేలా చేయడమే కాకుండా అతని పై చర్యలు తీసుకోవాలని శ్రీరామ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీడీపీ బాధితుల పక్షాన పోరాడుతుందన్నారు. ధర్మవరం లో చేనేతలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.



చైతన్యరథం

# ఎన్నికలకు టీడీపీ సిద్ధం

## అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం



అమరావతి: అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్ధంగా ఉందన్నారు. ఎంత త్వరగా ఎన్నికలు వస్తే అంత త్వరగా రాష్ట్రానికి పట్టిన వైసీపీ ప్రభుత్వ శని వదులుతుందన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన 1000 మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన పాణ్యం సావిత్రమ్మ, పాణ్యం సుబ్బారాయుడు, వారి మద్దతు దారులు, అనుచరులకు స్వాగతం పలుకుతున్నాన న్నారు. జగన్ పాలనలో ప్రజలు నాలుగేళ్ల నరకాన్ని అనుభవిస్తున్నారన్నారు. సొంత బాబాయిని చంపిన వ్యక్తి జగన్. అలాంటి జగన్‌కు ఎవ్వరూ ఓటేయరు. జగన్‌మోహన్‌రెడ్డికి పులివెందుల్లో ఈ సారి ఓటమి ఖాయమన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు నియోజకవర్గానికి బకాసురుడిలా తయారయ్యారన్నారు. ఎమ్మెల్యే చేసిన తప్పులను ప్రశ్నించినందుకు నందం సుబ్బయ్య అనే టీడీపీ కార్యకర్తను చంపేశారన్నారు. మట్కా నిర్వహణ.. గుట్కాల అమ్మకం.. తోపుడు బళ్లదగ్గర కూడా మామూళ్లువసూలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లుకు అలవాటు అన్నారు.

### బాదుడుకు అంతే లేదు

జగన్ పాలనలో ప్రజలపై బాదుడుకు అంతే లేకుండా పోయిందన్నారు. 4 ఏళ్లలో 8 సార్లు కరెంట్ చార్జీలు పెంచి రూ. 51 వేల కోట్ల మేర విద్యుత్ భారం మోపారు. టీడీపీ ప్రభుత్వం రాగానే



కరెంట్ ఛార్జీలు తగ్గిస్తాం. నేడు టమాటా కేజీ రూ. 200కు చేరింది. నిత్యావసర ధరలు పెరిగాయి. టీడీపీ హయాంలో ధరలు పెరిగితే నియంత్రించాం. ఉల్లిపాయ ధరలు పెరిగితే నాసిక్ నుంచి ఉల్లి పాయలు తెప్పించి ధరలను నియంత్రించామన్నారు. చెత్త మీద పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి జగన అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలుంటే అంత మందికి ఏడాదికి రూ. 15 వేలు ఇస్తాం. ముగ్గురు పిల్లలుంటే రూ. 45 వేలు.. నలుగురు పిల్లలుంటే రూ. 60 వేలు ఇస్తాం. ఈ ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవు. ఫిష్ మార్కెట్ పెట్టి ఉద్యోగాలు తెచ్చానని చెప్పుకునే సీఎం జగన్ ఒక్కరే అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. పరిశ్రమలు,పెట్టుబడులు తెస్తామన్నారు. యువతకు ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. అన్నదాత పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20వేలు ఇస్తాం.

ప్రతి ఇంటికి కుళాయి ఇస్తాం.. మంచినీటి సౌకర్యం కల్పిస్తాం. బీసీల కోసం రక్షణ చట్టం తెస్తాం. ఉచిత ప్రయాణం ద్వారా ప్రతి అడబిడ్డకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తాం.

### ముస్లింలకు ఒక్క మేలైనా చేశారా?

ఈ ముఖ్యమంత్రి నాలుగేళ్లలో ముస్లింలకు ఒక్క మేలు చేశారా? కడపలో హజ్ హౌస్ నేనే కట్టాను. జగన్ రెడ్డి నాలుగేళ్లలో ఏం చేశావో చెప్పగలవా? టీడీపీ హయాంలో రంజాన్ తోఫా ఇచ్చాం. విదేశీ విద్యలో అవకాశం కల్పించాం. మసీదులకు ఆర్థిక సాయం అందజేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. బక్రీద్ రోజున మాచర్లలో అన్వర్ ని అరెస్టు చేయటం దుర్మార్గం. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఈ వైసీపీ నాయకులే.

### పోలవరాన్ని నాశనం చేశారు

72 శాతం పూర్తి చేసిన పోలవరాన్ని జగన్ నాశనం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది. గోదావరి పెన్నా అనుసంధానం జరిగితే రాష్ట్రంలో నీటి కొరతే ఉండేది కాదని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాలకుడు ఈ జగన్ రెడ్డి. జగన్ పాలనలో అమర్ రాజా, లులు వంటి కంపెనీలు వెళ్లిపోయాయి. పెట్టుబడులు తరలిపోయాయి. నేను 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా...మూడు సార్లు సీఎంగా పనిచేశా. తెలుగు వారిని ఉన్నత స్థితిలో చూడడమే నాలక్ష్యం. బాంబులకే భయపడని కుటుంబం మాది... యువగళంలో లోకేష్‌పై కోడిగుడ్లు వేస్తే భయపడతామా? ప్రొద్దుటూరు ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి చెయ్యని తప్పుకు 29 రోజులు జైలు శిక్ష అనుభవించాడు ఏం తప్పు చేశాడని అతన్ని జైల్లో పెట్టారు. ఆడబిడ్డలకి రాష్ట్రంలో రక్షణ లేదు. రేపల్లె లో జరిగిన అమర్నాథ్ ఘటన కలిచివేసింది. అక్కని కాపాడుకొవటానికి వెళ్లిన తమ్ముడుని అతి కిరాతకంగా చంపేశారు. తాడిపత్రిలో సిఐ ఆనందరావు ఎమ్మెల్యే అరాచకం వల్ల ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. రాష్ట్రంలో సీఎం గ్రాఫ్ వేగంగా పడిపోతుంది. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా వైసీపీ ఇంటికి పోవడం ఖాయం. నిన్నా మొన్నా జగన్ ఢిల్లీకి వెళ్లాడు.. ఏ సాధించాడు..? హోదా? తెచ్చాడా...పోలవరం నిధులు తెచ్చాడా...విభజన హామీలు సాధించాడా. ముందస్తు ఎన్నికలంటూ వాళ్లే లీకులిస్తారు.. వాళ్లే ఖండిస్తారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ సిద్ధం. ఎంత త్వరగా ఎన్నికలు వస్తే.. జగన్ అంత త్వరగా ఇంటికి పోతాడు. అంత త్వరగా ప్రభుత్వ శని వదులుతుంది. ఈ చేరికల కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పార్టీ నేతలు మౌలానా ముస్తాక్ అహ్మద్,నాగుల్ మీరా, సయ్యద్ రఫీ పాల్గొన్నారు.

### పక్క రాష్ట్రాలు వద్దన్న అమూల్‌కు ఇక్కడ పెద్ద పీట

ప్రొద్దుటూరులో మూతపడ్డ డెయిరీని జగన్ తెరిపించలేదు... కానీ చిత్తూరు డెయిరీని అమూల్‌కు అప్పగించేశారు. చిత్తూరు డైరీ ఓపెన్ చేయలేరు... ఈ రాష్ట్రాన్ని అమూల్ బేబీకి తాకట్టు పెడతాను అంటారు. రూ.6 వేల కోట్ల ఆస్తులు అమూల్‌కు రాసి ఇచ్చారు. ఎవడబ్బ సొమ్మని ప్రజల ఆస్తి రాసి ఇచ్చారని చంద్రబాబు ప్రశ్నించారు. కర్ణాటకలో అమూల్‌ను తిరస్కరించారు. తమిళనాడు వాళ్లు వద్దు అన్నారు. కానీ జగన్ అమూల్‌ను రాష్ట్రానికి తెచ్చారు. చిత్తూరు డెయిరీ, ఒంగోలు డెయిరీ ఆస్తులను అమూల్‌కు రాసి ఇచ్చారు.





చైతన్యరథం

## కోవూరు నియోజకవర్గంలో

# దుమ్మురేపిన యువగళం!

**అడుగడుగునా యువనేతకు మహిళల నీరాజనాలు ◆ కావలి నియోజకవర్గంలో యువనేతకు అపూర్వస్వాగతం**






కోవూరు/కావలి: యువనేత నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్మురేపింది. కోవూరు నియోజకవర్గంలో చివరిరోజైన శుక్రవారం యువగళం పాదయాత్ర భారీగా తరలివచ్చిన జనంతో హెూరెత్తింది. 149వరోజు యువగళం పాదయాత్ర కోవూరు నియోజకవర్గం రాజుపాలెం పిఎస్ ఆర్ కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా మహిళలు, యువకులు, వృద్ధులు యువనేతకు నీరాజనాలు పడుతూ సమస్యలను విన్నవించారు. మరి కొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు యానాది సామాజికవర్గీయులతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు.

రాజుపాలెం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర కొడవలూరు, గుండాలమ్మపాలెం, బసవయ్యపాలెం, రామతీర్థం క్రాస్, తలమంచి క్రాస్ మీదుగా నార్త్ అమలూరు క్రాస్ వద్ద కావలి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కావలి ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి, నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు. భారీ గజమాలలు, విచిత్రవేషధారణలు, బాణాసంచా మోతలతో హెూరెత్తించారు. 149వరోజున యువనేత లోకేష్ 17.1 కి.మీ. ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1950.3 కి.మీ. మేర పూర్తయింది.

ఈ సందర్భంగా పలువురు స్థానికులు లోకేష్‌కు తమ సమస్యలు విన్నవించుకున్నారు.







### వరినారు కొట్టుకుపోయినా పరిహారం ఇవ్వలేదు

గతేడాది నాకున్న రెండెకరాల్లో వరి నాటుదామని నారు పోశాను. వర్షాల ధాటికి నారు మొత్తం కొట్టుకుపోయింది. తర్వాత ప్రొద్దుతిరగుడు వేశాను. రూ.30 వేలు నష్టం వచ్చింది. రెండోకారు మళ్లీ వరి నాటాను..కోసి ఓదెలు పెట్టగా వర్షాలకు పంట మొత్తం తడిసి దిగుబడి రాలేదు. పరిహారం ఇస్తామంటూ అధికారులు రాసుకెళ్లినా ఇప్పటివరకు ఇవ్వలేదు. నాలుగేళ్లలో నాకు ఒక్కసారి కూడా పరిహారం గానీ, రైతు భరోసాగానీ రాలేదు. రైతు భరోసా ఎందుకు రావడం లేదని అడిగితే టెక్నికల్ సమస్య అంటున్నారు.

-పొన్నం హరిబాబు, నేదురుపల్లి, పొదలకూరు మండలం

### జీతాలు నెల చివర వరకు అందడం లేదు

నేను ఎపీఎస్ పీడీసీఎల్ లో లైన్ మెన్ గా కాంట్రాక్టు పద్ధతిలో 12 ఏళ్లుగా పని చేస్తున్నా. గతంలో జగన్ పాదయాత్ర చేసే సమయంలో మమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రూ.15 వేలు జీతం వస్తోంది. ఈ జీతానికే మాకు ప్రభుత్వ పథకాలు అందించడం లేదు. రూ.7 వేలున్న మా జీతాలు చంద్రబాబు రూ.15 వేలు చేశారు. ఇప్పుడు జీతాలు నెల చివరకు కూడా అందడంలేదు.

-సాంబశివరావు, ఏపీఎస్ పీడీసీఎల్ కాంట్రాక్ట్ ఉద్యోగి, విడవలూరు

### కళాకారుల బకాయిలు చెల్లించలేదు

గతంలో ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఏ జిల్లాలో కార్యక్రమాలు జరిగినా సాంస్కృతిక ప్రదర్శనలు చేసేవాడ్ని. 2014 నుండి 2019 వరకు సాంస్కృతికశాఖ కింద ప్రదర్శనలు నిర్వహించా. 2018-19 యేడాదికి సంబంధించిన మాకు రావాల్సిన పారితోషికాలు రాలేదు. ఎన్నిసార్లు జిల్లా కార్యాలయంలో అధికారులను కలిసిన స్పందించలేదు. నాకు రూ.68 వేలు రావాలి.

-ప్రసాద్, సాంస్కృతిక కళాకారుడు, రాజుపాలెం

### నమ్మి ఓట్లేస్తే ఉద్యోగాల నుండి పీకేశారు

నేను 2011 నుండి ఎన్‌అర్ఎస్టీసీలో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ గా పని చేస్తున్నా. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా గౌరవ వేతనం రూ.4 వేల నుండి రూ.7,500కు పెంచారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక మా జీతాలు పెంచకపోవడమే కాకుండా వేతనాలు నిలిపేసింది. గతంలో 1500 ఉన్న ఎన్ఆర్ఎస్టీసీ సెంటర్లను 81కి తగ్గించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1419 మందిని విధుల నుండి తప్పించారు. ఎన్నో ఏళ్లుగా ఉన్నవాళ్లను అర్థాంతరంగా తొలగిస్తే మేము ఎలా బతకాలి? జీతాలు రూ.10 వేలకు పెంచుతామని జగన్ పాదయాత్రలో హామీ ఇస్తే నమ్మి ఓట్లువేసి మోసపోయాం.

- కొమరగిరి ప్రమీల, నార్త్ రాజుపాలెం.

# దున్నపోతు ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చింది!



- యానాదుల సంక్షేమానికి సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి అమలుచేస్తాం
- యానాదుల పొట్టగొట్టే జి.ఓ.217 ను రద్దుచేస్తాం
- యానాదులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

కోవూరు: యానాదులు కూడా జగన్ బాధితులే, ఎస్టీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని జగన్ మోసం చేశాడని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.రాజుపాలెం పిఎస్ఆర్ కళ్యాణమండపం క్యాంప్ సైట్ వద్ద యానాది సామాజికవర్గ ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దున్నపోతు ప్రభుత్వానికి బైబై చెప్పాల్సిన సమయం వచ్చింది. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించింది. సంక్షేమ కార్యక్రమాలకు పెట్టే ఖర్చుని ఎస్టీ సబ్ ప్లాన్ లెక్కల్లో రాస్తున్నారు. యానాదులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను జగన్ ప్రభుత్వం వెనక్కి లాక్కుంది. యానాదులకు న్యాయం జరగాలి అంటే సైకో పోవాలి .. సైకిల్ రావాలి.

## సబ్ ప్లాన్ నిధులను ఎస్టీలకే ఖర్చుచేస్తాం!

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేవలం ఎస్టీల సంక్షేమం కోసమే వినియోగిస్తాం. గిరిజన గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం. అవసరమైన టీచర్లను నియమిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఐటీడిఏ లను బలోపేతం చేస్తాం. యానాదుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. దామాషా ప్రకారం యానాదుల కు నిధులు కేటాయిస్తాం. టిడిపి హయాంలో యానాదులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం.

## మేం వచ్చిన వెంటనే మహాశక్తి అమలుచేస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాన్ని అమలు చేస్తాం. ఆడ బిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకి రూ.1500 అందిస్తాం. 5ఏళ్లలో రూ.90వేల లబ్ధి చేకూరుస్తాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకి రూ.15 వేలు అందిస్తాం. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30వేలు.దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

## గిరిజనుల అభివృద్ధికి కృషిచేసింది టిడిపినే!

ఐటీడిఏ లు ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసింది టిడిపి. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇచ్చాం. 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా గుర్తించాం. తండాల్లో రోడ్లు, ఇళ్లు నిర్మించింది టిడిపి. తాగునీటి పథకాలు ప్రారంభించింది టిడిపి. జగన్ గిరిజనులకు ఎమ్మెల్సీ ఇస్తానని మోసం చేసాడు. సర్వేపల్లి లో యానాది యువకుడు పై వైసిపి నేతలు దాడి చేశారు. ఇప్పటి వరకూ వారి పై ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు.

## అధికారంలోకి వచ్చాక పెళ్లికానుక ఇస్తాం!

జగన్ కట్టింగ్ మాస్టర్ అందులో భాగంగా పెళ్లి కానుక కూడా కట్ చేశాడు. అనేక కండిషన్స్ పెట్టాడు. 6 లక్షల మందికి పెన్షన్లు కట్ చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తెచ్చిన చెత్త నిబంధనలు అన్ని ఎత్తేసి పెళ్లి కానుక అందజేస్తాం. ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ లో యానాదులను చేర్చే విధంగా టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కృషి చేస్తాం. యానాదుల చేతిలో ఉన్న చెరువులు అన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేశాడు జగన్. జగన్ యానాదుల పొట్ట కొడుతూ తెచ్చిన జీఓ 217 ని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లోనే రద్దు చేస్తాం. సచివాలయం, వాలంటీర్లు, సర్పంచులు... అన్ని వ్యవస్థలు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అందరూ కలిసి పని చేసే మంచి విధానం తీసుకొస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన యానాదుల కు ఇళ్లు కట్టించి ఇస్తాం. పిల్లలకు ఒక ఆస్తి లా మిగిలిపోయేలా నాణ్యమైన ఇళ్లు కట్టించి ఇస్తాం.

## గిరిజనులను జగన్ మోసం చేశారు

పాదయాత్రలో జగన్ గిరిజనులకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని నియోజకవర్గ ఇన్‌చార్జి ఇన్‌ఛార్జి దినేష్ రెడ్డి అన్నారు. యానాదులకు అనేక హామీలు ఇచ్చి జగన్ మోసం చేసారన్నారు. ఒక్క లోన్ కూడా ఇవ్వడం లేదన్నారు.

## ఐటీడీఏని నిర్వీర్యం చేశారు

ఈ సందర్భంగా యానాది సామాజిక వర్గీయులు మాట్లాడుతూ.. జగన్ పాలనలో ఐటిడిఏని నిర్వీర్యం చేసారు. రుణాలు ఇవ్వడం లేదు. గిరిజన గురుకుల పాఠశాలలో దుర్భర పరిస్థితులు ఉన్నాయి. కనీస మౌలిక సదుపాయాలు లేవు. యానాదులకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదు. జగన్ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారు.ఎస్టీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని మోసం చేశారు. యానాదులను ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ గా గుర్తించాలి. వైకాపా ప్రభుత్వం అనేక షరతులు పెట్టిపెళ్లి కానుక ఇవ్వడం లేదు. యానాదుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెట్టాలి. యానాదులకి జగన్ పాలనలో ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అందడం లేదన్నారు.

# మీరైనా న్యాయం చేయండి: ధాన్యం రైతులు

కోవూరు నియోజకవర్గం నార్త్ రాజుపాలెంలో ధాన్యం రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మాది డెల్టా ప్రాంతమైన వరిపంట ఎక్కువగా పండిస్తున్నాము.గత నాలుగేళ్లుగా ధాన్యం దిగుబడులు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఎకరాకు రూ.30వేల నుంచి 40వేల వరకు ఖర్చవుతోంది.ప్రస్తుత మార్కెట్ ప్రకారం ధాన్యానికి గిట్టుబాటు ధర రావడం లేదు.ఆర్ బికె ల్లో అధికారపార్టీ వారికి చెందిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారు.నెమ్ము పేరుతో పుట్టికి 7వేల రూపాయల తక్కువకు ధాన్యం కొంటున్నారు.ధాన్యం డబ్బు కూడా ఆరునెలల వరకు చెల్లించడం లేదు.2సంవత్సరాల క్రితం ధాన్యం ట్రాన్స్ పోర్టు డబ్బులు ఇప్పటికీ అందించలేదు.రాజకీయ నాయకులు దళారుల అవతారమెత్తి మమ్మల్ని మోసగిస్తున్నారు.ఈ నష్టాలను భరించలేక మేము రెండేళ్లు క్రాప్ హాలిడే ప్రకటించాము.మీ ప్రభుత్వం వచ్చాక మాకు న్యాయం చేయండి.

## అన్ని విధాలా ఆదుకుంటాం

ధాన్యం కొనుగోళ్లలో వైసిపి నేతలు మాఫియాగా మారి ఒక్క నెల్లూరు జిల్లాలోనే వెయ్యికోట్లు దోచుకున్నారు.కోవూరులో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి రైతులను ముంచేసి 50కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడ్డారు.గజదొంగ జగన్ రెడ్డి పాలనలో వైసిపి ఎమ్మెల్యే మాఫియాలుగా తయారయ్యారు.టిడిపి అధికారం ఉన్నపుడు 21రోజుల్లో రైతుల ధాన్యానికి డబ్బు చెల్లించాం.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తాం.రైతులను మోసగించే ధాన్యం మాఫియాలపై ఉక్కుపాదం మోపుతాం.రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితులు రానీయం, అన్నదాతలను అన్నివిధాలా ఆదుకుంటాం.

### గ్రావెల్ మాఫియాపై

# చర్యలు తీసుకోవాలి

### తలమంచి గ్రామస్తులు

కోవూరు నియోజకవర్గం తలమంచి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా మండలంలో 2వేల ఎకరాల గ్రావెల్ భూములు ఉన్నాయి.ఈ భూముల్లో అక్రమ గ్రావెల్ తవ్వకాల ద్వారా అధికార పార్టీ నాయకులు గత నాలుగేళ్లుగా వందల కోట్లు దోచుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా సుమారు 30అడుగుల లోతువరకు గ్రావెల్ తవ్వేశారు.గ్రావెల్ వాహనాల దెబ్బకు రోడ్లన్నీ పాడైపోయాయి.గ్రావెల్ మాఫియాను ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నారు.పోలీసుల సహకారంతో మాపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు బనాయిస్తున్నారు.మీరు అధికారంలోకి ప్రభుత్వ సంపదను అడ్డగోలుగా దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి.

## కఠిన చర్యలు తీసుకుంటాం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే గ్రావెల్ మాఫియాకు నాయకత్వం వహిస్తున్నారు.గత నాలుగేళ్లుగా రూ.25వేల కోట్ల విలువైన గ్రావెల్ ను అక్రమంగా దోచుకున్నారు.రుషికొండలాంటి చారిత్రక కొండలను గుండుకొట్టించి ప్రకృతిసంపదను ధ్వంసం చేశారు.కోర్టులు చీవాట్లు పెట్టినా ఈ దున్నపోతు ప్రభుత్వంలో చలనం లేదు.అక్రమార్కులకు పోలీసు వ్యవస్థ కొమ్ముకాయడం దారుణం.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రావెల్ దొంగలపై సిట్ తో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం.

చైతన్యరథం

# ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి: కొడవలూరు గ్రామస్తులు

కోవూరు నియోజకవర్గం కొడవలూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో ప్రభుత్వ భూములున్నాయి. అధికారులను లొంగదీసుకుని ఈ భూములను అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారు. సాగునీటి కాలువలను ఆక్రమించి వాటిపై పెద్దపెద్ద బిల్డింగులు కడుతున్నారు. వైసీపీ నేతల అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదు. లేఅవుట్‌లు వేసి పక్కనే ఉన్న ప్రభుత్వ భూములు, ఇతర భూములను కబ్జా చేస్తున్నారు.పంచాయతీల్లో గ్రామకంఠం భూములను చదును చేసి అమ్ముకుంటున్నారు.ఈ కబ్జాదారులకు ప్రభుత్వ పెద్దల అండదండలున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోండి.



### ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ భూములతో పాటు ప్రజల భూములకు కూడా రక్షణ లేకుండా పోయింది.ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కబ్జాదారులకు కొమ్ము కాయడం దుర్మార్గం. సాగునీటి కాల్వలు, కొండలు, గుట్టలను సైతం వైసిపి నేతలు మాయం చేస్తున్నారు.రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితుల భూమి విస్తీర్ణం తగ్గిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.తెలుగుదేశం ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక భూకబ్జాదురులపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రభుత్వ భూములతోపాటు ప్రజల భూముల రక్షణకు చర్యలు తీసుకుంటాం.

# గ్రామంలో అన్నీ సమస్యలే

**- గుండాలమ్మపాలెం పంచాయితీ సభ్యులు**

కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం గుండాలమ్మపాలెం గ్రామ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో 1,700మంది జనాభా ఉన్నారు.గ్రామంలో 1.5కిలోమీటర్ల దూరం సిమెంటు రోడ్డు, దీనికి కిలోమీటరు దూరం డ్రైనేజీ నిర్మించారు.మా పంచాయతీకి 14, 15 ఆర్థిక సంఘం నిధులు రూ.12లక్షలు రాగా, మొత్తం ప్రభుత్వం లాక్కుంది.మా గ్రామంలోని 4 శ్మశానాలకు ప్రహరీలు లేవు.గ్రామంలో మంచినీరు, ఇంటి పట్టాల సమస్యలు ఉన్నాయి.పొలానికి వెళ్లే దారులు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైన్లు అసంపూర్తిగా ఉన్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలోని పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలి.

### గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం

జగన్మోహన్‌రెడ్డి పాలన పంచాయతీలకు శాపంగా మారింది.పంచాయతీలకు 14, 15 ఆర్థిక సంఘం నుండి విడుదలైన రూ.8,600కోట్లను వైసిపి ప్రభుత్వం దారిమళ్లించింది. గ్రామాల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేకుండా పంచా యతీలను నిర్వీర్యం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు నిధులు ఇచ్చి బలోపేతం చేస్తాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి మళ్లీ గత వైభవం తెస్తాం.

# యువతకు ఉపాధి కల్పించాలి

**- మిదానీ ఫ్యాక్టరీ బాధితులు**

కోవూరు నియోజకవర్గం కొడవలూరు మిదానీ ఫ్యాక్టరీ బాధితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో మా మండలంలో గమేషా ఫ్యాక్టరీని స్థాపించారు.4వేల మంది ఈ కంపెనీలో ఉపాధి పొందుతున్నారు. ఈ కంపెనీకి కొంత దూరంలో మిధానీ ఫ్యాక్టరీని స్థాపించేం దుకు అన్ని అనుమతులు వచ్చాయి.కంపెనీని కట్టడం మొదలుపెట్టే దశలో స్థానిక ఎమ్మెల్యేకు కప్పం కట్టలేక ఫ్యాక్టరీని ఎత్తేశారు.మండలంలో 6వేల మంది యువత ఉపాధి అవకాశాలు లేక కూలీ పనులకు వెళుతున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక యువతకు ఉపాధి కల్పించే ఫ్యాక్టరీలు కట్టించాలి.

### పెద్ద ఎత్తున పరిశ్రమలు రప్పిస్తాం

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జె-ట్యాక్స్ కట్టలేక 10లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకోవడానికి లక్షలాదిమంది యువత భవితను ఫణంగా పెడుతున్నారు.గత నాలుగేళ్లలో అమర్ రాజా, ఫాక్స్ కాన్, జాకీ, ఎపిపి పేపర్ మిల్స్ వంటి ఎన్నో పరిశ్రమలు పరారయ్యాయి.గత టిడిపి ప్రభుత్వ హయాంలో 40వేల పరిశ్రమలు ఏర్పాటై, 6లక్షలమందికి ఉద్యోగావకాశాలు లభించినట్లు జగన్ ప్రభుత్వం అధికారికంగా తెలిపింది.టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దఎత్తున పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించి 20లక్షల ఉద్యోగాలిస్తాం.పారిశ్రామికవేత్తలకు జె-ట్యాక్స్ బెడద లేకుండా సులభతర లైసెన్సింగ్ విధానాన్ని అమలుచేస్తాం.



# గ్రావెల్ తవ్వకాలతో ఇబ్బందులు

**- నార్త్ అమలూరు గ్రామస్తులు**

కావలి నియోజకవర్గం నార్త్ అమలూరు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.గ్రావెల్ మాఫియా కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాం. కొందరు వైసిపి నాయకులు అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేస్తూ పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు.విచ్చలవిడి గ్రావెల్ తవ్వకాల కారణంగా నీరు, భూమి కలుషితమవుతున్నాయి.గ్రావెల్ తవ్వకాల వల్ల ఏర్పడిన గోతుల్లో పడి పశువులు ప్రమాదాల బారిన పడుతున్నాయి.మా గ్రామంతోపాటు పొరుగున ఉన్న 3 గ్రామాల రైతులకు నార్త్ అమలూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం నిలిపివేసింది.దీనివల్ల పంటపొలాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మేము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి.

### గ్రావెల్ దొంగలపై ఉక్కుపాదం

రాష్ట్రప్రజలు ఏమైపోయినా ఫర్వాలేదు, తమ ఖజానా నిండాలన్నది జగన్ రెడ్డి సిద్ధాంతం.ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో వైసిపి ఎమ్మెల్యేలు మాఫియాలు తయారై ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రావెల్ దొంగలపై ఉక్కుపాదం మోపుతాం.నార్త్ అమలూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేసి రైతుల తాగునీటి కష్టాలు తీరుస్తాం.

# పొలాలకు వెళ్లేందుకు దారి లేదు

**- బీరంగుంట గ్రామస్తులు**

కావలి నియోజకవర్గం బీరంగుంట వాసులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 1500ఎకరాల రైతులు వ్యవ సాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పొలాలకు వెళ్లేందుకు దారిలేక పైడేరు కాల్వ దాటాల్సివస్తోంది. ఈ సమయంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తు న్నాయి. గత ప్రభుత్వంలో ఈ కాలువపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ వంతెన పనులను పట్టించు కోకుండా వది లేసింది. మీరు అధికారంలోకి వచ్చాక పైడేరు కాల్వపై వంతెన నిర్మాణం చేపట్టండి.

### వంతెన నిర్మించి రైతుల కష్టాలు తీరుస్తాం

జగన్మోహన్‌రెడ్డి, ఆయన సామంతరాజులకు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజాసమస్యలు పట్టడం లేదు.రైతులకు సాగునీరు అందించే పిల్లకాల్వలను కూడా ఈ ప్రభుత్వం వచ్చాక చేపట్టలేదు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైడేరు కాల్వపై వంతెన నిర్మాణం చేపట్టి రైతుల కష్టాలు తీరుస్తాం. రాష్ట్రవ్యాప్తంగా పొలాలకు వెళ్లే పుంతరోడ్ల నిర్మాణం చేపట్టి, రైతుల కష్టాలు తీరుస్తాం.

# శ్మశాన వాటిక ఏర్పాటుచేయాలి

## బీరంగుంట రైస్ మిల్ కాలనీ వాసులు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం బీరంగుంట రైస్ మిల్ కాలనీ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో 150 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాం.మా గ్రామానికి శ్మశానం లేదు, శ్మశానం విషయంలో రెండు గ్రామాల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి.వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదు.దళితులు ఎక్కువగా ఉన్న మా గ్రామంలో శ్మశాన వాటిక ఏర్పాటుచేయాలి.అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలిస్తామని ముఖ్యమంత్రి చెప్పినా దళితులు ఎక్కువగా ఉన్న మా గ్రామంలో ఇళ్లస్థలాలు ఇవ్వలేదు.అనర్హులకు మాత్రం స్థలాలు కేటాయిస్తారు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు ఇళ్లస్థలాలు ఇప్పించండి.

### సమస్య తీరుస్తాం

ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక దళితుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. దళితులకు చెందాల్సిన రూ.28,147 కోట్ల నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్‌రెడ్డి.పేదలకు సెంటుపట్టా పేరుతో 7వేల కోట్లు దోచు కున్న వైసిపి నేతలు తమ పార్టీవారికి స్థలాలు ఇస్తూ అసలైన లబ్ధిదారులను గాలికొదిలేయడం దుర్మార్గం.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైస్ మిల్ కాలనీలో శ్మశానం ఏర్పాటుచేస్తాం.అర్హుడైన ప్రతి పేదవాడికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తాం.



# తాగు నీటి సమస్యతో ఇబ్బంది

## - ఇందుపూరు గ్రామస్తులు

కావలి నియోజకవర్గం ఇందుపూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, నీటికోసం కిలోమీటరు దూరంలో ఉన్న బోరు వద్దకు వెళ్లాల్సి వస్తోంది.గత నాలుగేళ్లుగా నాయకులు పట్టించుకోకపోవడంతో ఇబ్బంది పడుతు న్నాం.మా గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.అనర్హులకు మాత్రం ఇళ్లస్థలాలు కేటాయిన్నారు.మీరు అధికారం లోకి వచ్చాక మాగ్రామంలో తాగునీరు, ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించండి.

### ఇంటింటికీ తాగునీటి కుళాయి

రాష్ట్రంలో లక్షలకోట్లు అప్పులు చేస్తున్న జగన్ గ్రామీణ ప్రజలకు గుక్కెడు నీరు అందించలేకపోవడం దారుణం.సెంటుపట్టాలను సైతం వైసిపి దొంగలు ఆదాయవనరుగా మార్చుకున్నరు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటిస్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తాం.

# ఉపాధి పనులు లేక ఇబ్బందులు

## - నార్త్ మోపూరు గ్రామస్తులు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం నార్త్ మోపూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామంతోపాటు మరో రెండు పంచాయితీలను కలిపి నగర పంచాయితీగా ఏర్పాటుచేశారు.మా గ్రామంలో మెజారిటీ బలహీనవర్గాల కుటుం బాలు ఉపాధిహామీ కూలీలుగా ఉన్నారు.నగర పంచాయితీగా ఏర్పాటుచేయడం వల్ల మా గ్రామస్తులకు ఉపాధి పనులులేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు.దీనిపై మేం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, గత నాలుగేళ్లుగా ఎన్నికలు కూడా నిర్వహించలేదు.అయితే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతోంది.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యను పరిష్కరించండి.

### మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు సముచితమైన నిర్ణయం

కేవలం పన్నుల బాదుడు కోసమే వైసిపి ప్రభుత్వం పంచాయితీలను అప్‌గ్రేడ్ చేసింది.నగరపంచాయితీగా మార్చాక పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేకపోవడం అన్యాయం.'నార్త్ మోపూరు గ్రామప్రజలకు ఉపాధి హామీ పనుల విషయమై కేంద్రానికి లేఖరాస్తాం.గ్రామంలో మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు సముచితమైన నిర్ణయం తీసుకుంటాం.







సంపాదకీయం

చైతన్యరథం

# బెల్టు షాపులు రద్దుపై
# జగన్ రెడ్డి ఉత్తిత్తి భీషణ ప్రతిజ్ఞలు!

పేద ప్రజల ఆస్తులు, ఆరోగ్యం గుల్ల చేస్తున్న బెల్టు షాపులను రద్దు చేసాం అంటూ జగన్ నోటివెంట వెలువడిన భీషణ ప్రతిజ్ఞలు ఉత్తిత్తి గానే మిగిలి పొయ్యాయి. బెల్టు షాపులు పై ఉక్కు పాదం మోపామన్న జగన్ మాటలు కోటలు దాటాయి తప్ప చేతలు గడప దాటలేదు.రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బెల్టు షాపులు దందా సాగుతొందని చెప్పడానికి చెప్పడానికి గ్రామం, పట్టణ అనే తేడా లేకుండా గుడి, బడి కిరాణా, పాన్ షాపుల్లో ప్రతి చోట కనిపిస్తున్న బెల్టుషాపులే సాక్ష్యం. బెల్టు షాపుల నిర్వహణలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైసిపి మద్దతు దారులదే కీలక పాత్ర. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 4,380 మద్యం షాపులున్నాయని, రెండు విడతల్లో వాటిని ప్రభుత్వం 2,934కు తగ్గించామని, అలాగే షాపుల్లోనే మద్యం తాగేందుకు వీలుగా ఉండే పర్మిట్ రూంలను తొలగించామని. దీంతో మద్యం అమ్మకాలు భారీగా తగ్గి పోతాయని ప్రచారం చేసుకొన్నారు. కానీ అ తర్వాత సీన్ రివర్స్ అయింది. తగ్గిన షాపులకు బదులుగా ఊరూరా బెల్టులు వెలిశాయి. మద్యం షాపులు తొలగించిన చోట్ల ప్రత్యామ్నాయంగా బెల్టు షాపులు వెలిశాయి. ప్రభుత్వం బెల్టుషాపులను వైసీపీ కార్యకర్తలకు ఉపాధి షాపులుగా మార్చింది తప్ప బెల్టు షాపులపై కఠిన వైఖరి ప్రదర్శించలేదు ప్రభుత్వం. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో బెల్టు షాపుల సంఖ్య పెరిగిందని మద్య విమోచన కమిటీ మాజీ చైర్మన్ వి లక్ష్మణ్ రెడ్డి కూడా అన్నారు. బెల్టు షాపులు ఒక్కో గ్రామంలో 10 నుంచి 15బెల్టు షాపులున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్రంలో బెల్టు షాపులు తుడిచి పెట్టేశామని జగన్ ప్రభుత్వం చెప్పుకొన్న గొప్పలన్నీ అవాస్తవాలని తేలిపోయింది. ప్రభుత్వ బెల్టు షాపులకు ప్రభుత్వ దుకాణాల నుంచే వేర్వేరు మార్గాల్లో గ్రామాలకు తరలించి మద్యం విక్రయిస్తున్నట్లు లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

అంతేకాదు రాష్ట్రంలోనాటు సారా ఉత్పత్తి, విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు ఇంటిలి జెన్స్ నివేదిక వెల్లడించింది.అధికార పార్టీ నేతల అండ తోనే బెల్టు షాపుల దందా నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బెల్టు షాపులు, నాటు సారా అమ్మకాలకు పాల్పడుతున్న వారిలో 90శాతం మంది అధికార పార్టీ నాయకులే అని స్వయంగా ఇంటెలిజెన్స్ విభాగమే ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వెల్లడైంది. గత ప్రభుత్వం మద్యం అమ్మకాలను పెంచాలని అధికారులకు లక్ష్యాలను విధించే వారని,ప్రతి మనిషిని ఎలా తాగుబోతులను చెయ్యాలనే అలోచనతోనే మద్యం అమ్మకాలను గ్రామ స్థాయికి వరకు తీసుకెళ్లారని, మేం అధికారంలోకి వచ్చాక ఒక్క బెల్టు షాపు లేకుండా చేశామని,పాలనలో గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఉందో లేదో నాకైతే తెలియదు కానీ ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో బడి, గుడి పక్కన మద్యం బెల్టు షాపులున్నాయి. ఫోన్ కొడితే మినరల్ వాటర్ వస్తుందో లేదో తెలియదు. కానీ మద్యం మాత్రం నేరుగా ఇంటికే వస్తుందని ఎద్దేవా చేసిన పెద్దమనిషి జగన్ తన పాలనలో వేల సంఖ్యలో వెలసిన బెల్టు షాపులకు ఎం సమాధానం చెబుతారు? అధికారంలోకి వస్తే దశలవారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తాం. స్టార్ హెూటళ్లలో మినహా ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తాం. నా అక్కచెల్లెమ్మల కన్నీళ్లు తుడుస్తాను మద్యాన్ని లేకుండా చేస్తాను అంటూ గప్పాలు కొట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నేడు రోజుకు సగటు అమ్మకాలు రూ.80 కోట్ల విలువైన మద్యాన్ని, నెలకు దాదాపు రూ.2300కోట్ల మద్యాన్ని మొత్తం కలిపి నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో 1,01,599కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు సమాచారం. రోజువారీ అమ్మకాల్లో సుమారు రూ.60కోట్ల మద్యం షాపుల్లో, మరో రూ.20కోట్ల విలువైన మద్యం బార్లలో అమ్ముతున్నట్లు సమాచారం. నేరుగాపేదల ఖాతాల్లోకి నగదు వేస్తున్నామని గొప్పలు చెబుతున్న జగన్ రెడ్డి అందులో దాదాపు మూడో వంతు నిధులు మద్యం అమ్మకాల ద్వారా గుంజుతున్న విషయాన్ని దాచిపెడుతున్నారు. గత నాలుగేళ్లలో ఇప్పటి వరకూ సుమారు రెండున్నర లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేశామని చెబుతున్న పెద్ద మనిషి అందులో 2019-20 నుంచి ఇప్పటి వరకూ మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.86,722 కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని గుర్తించాలి. దీన్నిబట్టి జగన్ రెడ్డి సంక్షేమ పథకాలకు చేస్తున్న ఖర్చులో దాదాపు మూడో వంతు మద్యం అమ్మకాల నుంచే వచ్చిందన్న ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. మద్యం దుకాణాలు ప్రవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటే లాభాల కోసం మద్యం విక్రయాలను పెంచుకోవడానికి బెల్టు షాపులు పెడతారని,అందుకే ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడుపుతుందని ,మేము అధికారంలోకి వచ్చాక బెల్టు షాపులు తొలగించామని జగన్ రెడ్డి చెప్పారు. ఇప్పడు తన పాలనలో వేల సంఖ్యలోఊరారా వెలసిన బెల్టు షాపులకు జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? మద్యపాన నిషేదం అమలు దేవుడెరుగు. వూరు వాడ వైసీపీ కార్య కర్తలు బెల్టు షాపులు విచ్చల విడిగా నిర్వహిస్తున్నా పట్టించుకొనే నాథుడే లేదు. జగన్ ధనదాహానికి పచ్చని సంసారాలు నాశనం అవుతున్నాయి. దశల వారీ మధ్య నిషేధం, నియంత్రణ హామీలు అన్నికొల్లబోయి నకిలీ మద్యంతో విషాద ఘటనలు నమోదు అవుతున్నారు. దశల వారీ మద్య నిషేదం హామీ బూటకంగా మిగిలిపోయింది. నేడు మద్యం ఆదాయమే ప్రభుత్వానికి దిక్కు అయింది.2019-20లో దేశవ్యాప్తంగా మద్యం అమ్మకాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు రూ.1,75 లక్షల కోట్లను అర్జించినట్లు సమాచారం. తర్వాత 2021-22 నాటికి అది 34శాతం పెరిగింది. తెలంగాణలో ఆ పెరుగుదల 42శాతం నమోదు కాగా అంధ్రప్రదేశ్ అది ఏకంగా 115 శాతానికి ఎగబాకింది. పైగా పథకాల కోసమే మద్యం అమ్మాల్సి వస్తుంది అంటూ మాది సంక్షేమ రాజ్య భావనే అని ప్రజలను ఘోరంగా పరిహస మాడుతున్నారు. దశల వారీ మద్యపాన నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మహిళలను దశల వారీగా దగా చేశారు. దశల వారీ మద్య నిషేదం ఒట్టి వాగ్దానంగానే మిగిలిపోయింది. మద్యం ఆదాయమే ప్రభుత్వానికి దిక్కు అయింది. ఆదాయం కొరకు పేదల రక్తాన్ని కాసులుగా పిండుకొంటూ బూటకపు సంక్షేమంతో బురిడీ కొట్టిస్తు బడుగు జీవుల బలహీనతను సొమ్ము చేసుకొంటు న్నారు. ఎన్నికలు ముందు మద్యాన్ని ఎరులై పారిస్తున్నారని గుండెలు బాదుకొన్న జగన్ అధికారంలోకి వచ్చాక జగన్ నాలుగు వంకర్లు తిరిగింది.మద్య పానంతో ఇబ్బంది పడుతున్న నా అక్క చెల్లెళ్ల కన్నీళ్లు తుడుస్తానని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ తన అవసరం తీరగానే మద్యాన్ని ఎరులై పారిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని కల్తీ బ్రాండ్లు అమ్మడమే కాక, మద్యం అమ్మకాలపై టార్గెట్లు పెట్టి మరీ ఆదాయం పెంచుకుంటున్నారు తప్ప మద్యనిషేదం అమలుకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. స్టార్ హెూటళ్ళలో తప్ప మందు ఎక్కడా వుండదని ఊదర గొట్టిన పెద్ద మనిషి ప్రస్తుతం తాగే మద్యాన్నే కాకుండా భవిష్యత్‌లో తాగ బోయే మద్యాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన ఘనుడు జగన్ రెడ్డి. కమీషన్ల కోసం కక్కుర్తి పడి కల్తీ మద్యం అమ్ముతూ మందు బాబుల ఆస్తులు, అరోగ్యాన్ని గుల్ల చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని కల్తీ బ్రాండ్లు అమ్మడమే కాక, మద్యం అమ్మకాలపై టార్గెట్లు పెట్టి మరీ అదాయం పెంచుకుంటున్నారు తప్ప మద్యనిషేదం అమలుకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. మహిళల తాళిబొట్లు తెంచుతూ కోట్లాది రూపాయలు పోగేసుకొంటున్నారు.మద్యంతో సేద తీరే శ్రమ జీవుల బలహీనతే పెట్టుబడిగా జగన్ ప్రభుత్వానికి కాసుల పంట పండిస్తోంది. దీనిని బట్టి జగన్ రెడ్డి విశ్వసనీయత ఏమిటో ప్రజలే అర్థం చేసుకోవాల్సి వుంది.ఆదాయం మీద ద్యాస తప్ప మద్యనిషేధం,నియంత్రణ అమలు చేయాలన్న ఉద్దేశ్యం,చిత్తశుద్ధి ఏ కోశానా జగన్ ప్రభుత్వానికి లేదని అర్థం అవుతుంది. మద్యపాన నిషేదం అమలు దేవుడెరుగు. వూరు వాడ వైసీపీ కార్య కర్తలు బెల్టు షాపులు విచ్చల విడిగా నిర్వహిస్తున్నా పట్టించుకొనే నాధుదే లేదు.అధికార పార్టీ నాయకుల వికృత వ్యాపారానికి, ధనదాహానికి పచ్చని కుటుంబాలు నాశనం అవుతున్నాయి, పేద మహిళల తాళిబొట్లు తెంచుతూ కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి, మత్తు పధార్థాల మాఫియా చెలరేగిపోతోంది. ఒకప్పుడు ముంబయి,ఢిల్లీ వంటి మహానగరాలకే పరిమితం అయిన ఈ జాఢ్యం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించింది.

## డ్రగ్స్ స్మగ్లింగ్‌లో ఏపి నెంబర్ వన్

డ్రగ్స్ స్మగ్లింగ్‌లో అంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా నిలవడం సిగ్గు చేటు. దేశంలో 2021-22 సంవత్సరంలో డ్రగ్స్‌ని అత్యధిక స్థాయిలో అంధ్రప్రదేశ్‌లోనే స్వాధీనం చేసుకొన్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్‌ఐ)పేరుతొ తయారుచేసిన నివేదికను కేంద్ర ఆర్థికమంత్రి విడుదల చేశారు. ఆ నివేదిక ప్రకారం కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు (సి.ఆర్పీ.ఎఫ్)2021-22 ఏడాదిలో 18,267 కిలోలు నార్కోటిక్స్ స్వాధీనం చేసుకోవడం అందోళనకరం. డీ.అర్.ఐ నేతృత్వంలో ఏపీలో 1,057కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం, అన్‌లైన్‌లో కూడా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయంటే జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్ధమౌతోంది. మద్యం, మాదక ద్రవ్యాలు విక్రయం పెరిగి పోవడంతో ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై 4,340 అత్యాచారాలు జరిగాయని కేంద్ర హెూం సహాయ మంత్రి అజరు కుమార్ మిశ్రా లోక్‌సభలో కేంద్ర మంత్రి వెల్లడించారు. అన్నిటిలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వున్నగా నిలిచింది జగన్ పాలనలో. డ్రగ్స్ స్మగ్లింగ్‌లో నెంబర్ వన్- మద్యం అమ్మకాలలో నెంబర్ వన్, రైతు అత్మహత్యల్లో నెంబర్ వన్, మహిళలపై దాడులు, అఘాయిత్యాలలో నెంబర్ వన్, అప్పుల్లో అంధ్రప్రదేశ్ నెంబర్ వన్, దేశ వ్యాప్తంగా 56 సీబీఐ కేసులు నమోదు అయితే ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 10 సీబీఐ కేసులు నమోదు అయినట్లు సమాచారం. సీబీఐ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలిపిన ఘనత జగన్ రెడ్డిదే.

# మార్పు కోసం యువగళం







యువనేత నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్ములేపింది. కోవూరు నియోజకవర్గంలో చివరిరోజైన శుక్రవారం యువగళం పాదయాత్ర భారీగా తరలివచ్చిన జనంతో హోరెత్తింది. 149వరోజు యువగళం పాదయాత్ర కోవూరు నియోజకవర్గం రాజుపాలెం పిఎస్ ఆర్ కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా మహిళలు, యువకులు, వృద్ధులు యువనేతకు నీరాజనాలు పడుతూ సమస్యలను విన్నవించారు.























# అపరిచితుడి అసలు రూపం

## దళితులు, గిరిజనులకు జగన్మోసం

**కపట సాక్షి**

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిత్య అసత్యాల పరంపరలో భాగంగా తన అక్రమ మానస పుత్రిక 'సాక్షి' 07.07.2023 సంచికలో దళితులు, గిరిజనులకు ఆయన గత తెలుగుదేశం ప్రభుత్వం కంటే ఎంతో మేలు చేస్తున్నాడని తన పాఠకులను నమ్మించే ప్రయత్నం చేసింది. యథావిధంగా.. వాస్తవాలను కప్పిపుచ్చి అసత్యాలను వండివార్చే విఫల ప్రయత్నం చేసింది. ఈ కపట కథనంలోని అంతర్ వైరుధ్యాలు విస్మయం కలుగజేస్తాయి.

ఈ కపట నాటకంలో 'సాక్షి' వండి వార్చిన విషయాలు, వాటి వెనుక దాగిన వాస్తవాలను అంశాలవారీగా పరిశీలిద్దాం:

**1. జగన్ ప్రభుత్వంలోనే ఎస్సీ, ఎస్టీలపై తక్కువగా దాడులు**

**వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వ రికార్డుల్లోని అంకెలతో నిమిత్తం లేకుండా గత నాలుగేళ్లకు పైగా ఈ రెండు వర్గాల ప్రజలు గురవుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను ప్రతిరోజు గమనిస్తున్న ప్రజలకు ఇది విస్మయం కలిగించే కఠోర అబద్ధం. ఈ విషయం 'సాక్షి' ఎడిటోరియల్ పేజీలో ప్రచురించిన వ్యాసంలో వెల్లడించిన అంకెల ఆధారంగానే వెల్లడైంది. వాటి మేరకు... 2016, 2017, 2018లలో నమోదైన మొత్తం కేసుల కంటే జగన్ హయాంలో 2019, 2020, 2021లలో నమోదైన కేసులే ఎక్కువ అని స్పష్టంగా అంకెల ఆధారంగా ఆ పత్రికే వెల్లడించింది. మరి.. ఈ వర్గాలపై తెదేపా ప్రభుత్వంలో ఎక్కువ దాడులు జరిగాయని ఏమొఖం పెట్టుకొని జగన్ రెడ్డి తరపున కపట 'సాక్షి' వకాల్తా పుచ్చుకోగలదు? ఇతరులపై ఆరోపణలు చేసేటప్పుడు సంఖ్యలతో కూడిన వాస్తవాలను కూడా విస్మరించే 'సాక్షి' నైజం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దళిత, గిరిజన వ్యతిరేక మానసికతను స్పష్టంగా వెల్లడించింది.

**2. గతానికి భిన్నంగా జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు లభిస్తున్న భద్రత, భరోసా వారికి గుండె ధైర్యాన్ని ఇస్తున్నాయి.**

**వాస్తవం:** ఈ విధంగా నిస్సిగ్గుగా బొంకటానికి ఎంతో ధైర్యమన్నా కావాలి. లేదా మూర్ఖత్వం అన్నా ఉండాలి. జగన్ హయాంలో నెలకు ముగ్గురు దళిత, గిరిజనుల హత్య, వారానికి నలుగురు మహిళలపై అత్యాచారాలు, రోజుకి దళితులపై ఏడు దాడులు జరుగుతుంటే.. ఎస్సీ, ఎస్టీలకు జగన్ కల్పిస్తున్న భద్రత ఏమిటో తెలుస్తూనే వుంది. ప్రతిరోజు ఏదో ఒకచోట ఈ రకమైన దాష్టీకాలు జరుగుతుంటే కనీసం ఒక్క సందర్భంలో కూడా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఖండించి వాటికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. అలా చేసి వుంటే అవి తగ్గేవి కదా! జగన్ రెడ్డి పార్టీ ఎన్ఆర్ఐ నాయకుడు పంచ్ ప్రభాకర్ తాజాగా దళితులను రాయలేని, వినలేని విధంగా దూషిస్తూ సోషల్ మీడియాలో వీడియో పెట్టటం, దళిత మహిళ హనుమాయమ్మను వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి చంపటం, జగన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో బొగ్గుల బట్టీ నిర్వహించే జంద్యాల కృష్ణయ్యను ఉత్తమరెడ్డి కుటుంబం కర్రలతో కొట్టి చంపటం, డాక్టర్ అచ్చెన్నను కిడ్నా ప్ చేసి హత్య చేయటం, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన కారు డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేయటం వంటి పలు దారుణాలు.. జగన్ రెడ్డి దళితులకు కల్పిస్తున్న భద్రతకు తార్కాణమా?

ఇక భరోసా విషయానికొస్తే పలు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల రద్దు, ఉప ప్రణాళికా నిధుల దారి మళ్లింపు, ఉన్నత, విదేశీ విద్యావకాశాల కుదింపు, స్వయం ఉపాధి పథకాల నిర్వీర్యం వంటి నిర్వాకాల వలన వారు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎస్సీ కాలనీల్లో ఉంటేనే ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ రెడ్డి వారికి భరోసా కల్పిస్తాడా?

**3. ఆయా చట్టాల కింద దళిత బాధితులు, సాక్ష్యులకు కోర్టులకు వెళ్లటానికి అయ్యే ఖర్చును జగన్ ప్రభుత్వం భరించటం దళితుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నిబద్ధతకు నిదర్శనం.**

**వాస్తవం:** చట్టాల మేరకు అట్టి సహాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించాల్సివుంటుంది. అది జగన్ ఘనత ఎలా అవుతుంది? అయినా.. అట్టి సహాయం కోసం ఎంతమంది కోరారో.. ఎంతమందికి నియమానుసారం ఇచ్చారో వెల్లడించే సాహసం మాత్రం జగన్ రెడ్డి కపట సాక్షిలో వెల్లడించలేదు. జగన్ రెడ్డికి ప్రమేయం ఉన్న కోడికత్తి కేసులో విచారణకు హాజరు కాకుండా నిందితుడు శ్రీనివాస్‌ను 4 సంవత్సరాలుగా జైల్లో మగ్గేలా చేశారు.

**4. ఎస్సీ, ఎస్టీల వేధింపుల కేసుల్లో చట్టప్రకారం కేసులు నమోదైన 60 రోజుల్లోనే జగన్ ప్రభుత్వం ఛార్జిషీట్లు దాఖలు చేస్తోంది.**

**వాస్తవం:** ఎప్పుడూ బొంకేవాడు తన నైజాన్ని తానే వెల్లడించుకుంటాడు. ఇది కపట సాక్షికి పూర్తిగా అన్వయిస్తుంది. సాక్షి ప్రచురించిన సదరు వ్యాసంలోనే ఎస్సీ, ఎస్టీల వేధింపు కేసుల్లో 60 రోజులలోపు దర్యాప్తు పూర్తి కావటంలేదని అంకెలతో సహా ప్రచురించారు. ఈ విధంగా వెల్లడయ్యే అంతర్ వైరుధ్యాలు కపట సాక్ష్యుల నైజానికి ప్రతీకలు.

**5. జగన్ రెడ్డి హయాంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి భారీగా పెరిగిన నిధులు**

**వాస్తవం:** ఎంతగా బొంకాలనుకున్నా.. ఆ మేరకు అంకెలు ప్రదర్శించినా.. ఆ అంకెల వెనుక దాగిన మర్మాన్ని గుర్తించినప్పుడు అలా బొంకేవాళ్ల బొక్కలు బయటపడతాయి. అదే విధంగా ఎస్సీ, ఎస్టీల విషయంలో కపట సాక్షి ప్రచురించిన వ్యాసంలో జరిగింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలోను, ప్రస్తుత జగన్ రెడ్డి పాలనలోనూ ఈ వర్గాలపై జరిగిన ఖర్చుల మొత్తాన్ని తెలుపుతూ జగన్ రెడ్డి ఆ వర్గాలకు ఎంతో చేశాడని చెప్పే కపట ప్రయత్నంలో ఆయన మానస పుత్రిక సాక్షి బోర్లపడింది. కాలానుగుణంగా.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వార్షిక బడ్జెట్‌లు పెరుగుతూ ఉంటాయి. గత తెలుగుదేశం హయాంలో.. సగటు వార్షిక బడ్జెట్ రూ. 1.40 లక్షల కోట్లు ఉండగా.. అది జగన్ హయాంలో రూ. 2.41 లక్షల కోట్లకు పెరిగింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం వెచ్చించబడిన ఖర్చును ఆయా సమయాల్లోని మొత్తం బడ్జెట్ లో ఏ శాతం మేరకు ఉన్నదన్న విషయాన్ని పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీలను జగన్ రెడ్డి మోసం చేశాడన్నది స్పష్టంగా తెలుస్తోంది.

**6. జగన్ హయంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు భారీగా పెరిగారు.**

**వాస్తవం:** కాలానుగుణంగా ఆయా సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల సంఖ్య పెరగటం సహజం. అయితే.. తప్పుడు మార్గంలో తిమ్మిని బొమ్మిని చేసి జగన్ రెడ్డికి లేని ఘనతను భూతద్దంలో చూపించడానికి కపట సాక్షి కుటిల ప్రయత్నం చేసింది. డీబీటీ పథకాల కింద జగన్ హయంలో భారీ సంఖ్యలో లబ్ధిదారులు పెరిగినట్లు నమ్మించడానికి అట్టి ప్రయత్నం జరిగింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో అమలుకాబడిన సంక్షేమ పథకాలు జగన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాల కంటే చాలా ఎక్కువైనప్పటికీ గతంలో పలు పథకాల కింద నగదు చెల్లింపులు జరిగేవి. తర్వాత కాలంలో దేశ వ్యాప్తంగా డీబీటీ చెల్లింపులు విస్తృతమయ్యాయి. తెదేపా హయాంలో నగదు పొందిన లబ్ధిదారులను లెక్కలోకి తీసుకోకుండా జగన్ హయాంలో డీబీటీ లబ్ధిదారులతో పోలుస్తూ అదే ఘనంగా చూపించే కుటిల ప్రయత్నం చేసింది కపట సాక్షి.

ఈ విధంగా అసత్యాలతో, కపట సాక్షి ప్రచురించిన వ్యాసంలోని అంతర్ వైరుధ్యాల సాక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీలకు చేసిన మోసాన్ని ఆయన మానస పుత్రికే బయటపెట్టింది. సత్యమేవ జయతే!

చైతన్యరథం

### 99శాతం హామీల అమలంటూ

# జగన్ రెడ్డి కట్టుకథలు

**- ప్రజల సమక్షంలో చర్చకు వస్తే ఆయన హామీల్లోని డొల్లతనం బయటపెడతాం**
**- టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ -**



అమరావతి (చైతన్యరథం): నాలుగేళ్లలో 99శాతం హామీలు అమలు చేశామని ముఖ్యమంత్రి, ఆయన బృందం ప్రజల్ని కట్టుకథలతో మోసగించేందుకు సిద్ధమైందని, మంత్రులు వైసీపీ ఎమ్మెల్యేలు, అధికార పార్టీకి వంతపాడే ఎవరైనా సరే జగన్‌రెడ్డి అమలుచేసిన హామీలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావచ్చని, ప్రజల సమక్షంలో చర్చకు తాము సిద్ధమని టీడీపీ అధికారప్రతినిధి సప్తగిరి ప్రసాద్ సవాల్ విసిరారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాట్లాడితే మాటతప్పను, మడమతిప్పను అని జగన్‌మోహన్‌రెడ్డి సొంతడబ్బాలు కొట్టుకుంటున్నారు. పాదయాత్ర సమయంలో అడబిడ్డలకు ఇచ్చిన మద్యపాననిషేధం హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. వారంలో రద్దుచేస్తానన్న సీపీఎస్ రద్దుహామీ సంగతేమిటి? 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ మహిళలకు నెలనెలా పింఛన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి హామీ ఏమైంది? రూ.1000 నుంచి రూ.10 లక్షల వరకు పేదల ఆరోగ్యంకోసం ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని చెప్పారు. ఏపీలోనే కాకుండా పక్కరాష్ట్రాల్లో కూడా ఆరోగ్యశ్రీ సేవలు అమలయ్యేలా చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి, రాష్ట్రంలో ఇప్పుడుఎన్ని నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు పేదలకు అందుతున్నాయో చెప్పాలి. పేదలు ఆరోగ్యశ్రీ కార్డుతీసుకొని ఆసుపత్రులకు వెళితే, బయటనుంచి బయటే గెంటేస్తున్నారన్నారు.

## పథకాలన్నీ రద్దు చేశారు

భారతదేశంలో ఏ నాయకుడు అమలు చేయనన్ని సంక్షేమ పథకాల్ని చంద్రబాబు అమలుచేస్తే వాటన్నింటినీ జగన్ రెడ్డి రద్దుచేశారని సప్తగిరి ప్రసాద్ విమర్శించారు. ముఖ్యంగా దళితులకు సంబంధించిన 27 పథకాల్ని ఒక్క కలం పోటుతో పక్కన పెట్టేశారు. దళితులంటే జగన్ రెడ్డికి ఎంత చిన్నచూపో అయనపాలనలో జరిగే దాడులు, దారుణాల్నిచూస్తేనే తెలుస్తోంది. చంద్రబాబు పేదల కడుపు నింపడానికి పెట్టిన అన్నా క్యాంటీన్లు మూసేశారు. పెళ్లికానుక పథకం రద్దుచేశారు. అంబేద్కర్ విదేశీవిద్య, ఎస్సీ, ఎస్టీల కోసం చంద్రబాబు పెట్టిన స్టడీసర్కిళ్లు, ఎన్టీఆర్ ఓవర్ సీస్ పథకం వంటివి ఎక్కడ అమల్లో ఉన్నాయని జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నామన్నారు. పాదయాత్ర సమయంలో, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చినహామీల్లో ఒక్కదాన్నీ సక్రమంగా నెరవేర్చని జగన్ రెడ్డి సిగ్గు లేకుండా 99శాతం పూర్తిచేశానని చెప్పడం సిగ్గుచేటన్నారు.

## పేదల కోసం చంద్రబాబు లక్షలాది టిడ్కో ఇళ్లు నిర్మించారు

చంద్రబాబుకి కుప్పంలో, తాడేపల్లిలో ఇల్లు లేకపోవచ్చుగానీ, పేదల కోసం ఆయన కట్టించిన లక్షలాది టిడ్కో ఇళ్లన్నీ అయనవేనని జగన్ రెడ్డి తెలుసుకుంటే మంచిదని సప్తగిరి ప్రసాద్ అన్నారు. జగన్ రెడ్డిలాగా ప్రజలసొమ్ము దోచుకొని, అప్పనంగా ఊరికొక ప్యాలెస్ కట్టుకోవడం చంద్రబాబుకి చేతగాదు. ప్రతిపక్ష నేతకు ఇల్లులేదంటున్న జగన్ రెడ్డి 4ఏళ్లలో పేదలకు ఎన్నిఇళ్లు కట్టించాడో చెప్పగ లరా? సొంత నియోజక వర్గం పులి వెందులలో బస్టాండ్ కట్టలేని అసమర్థ ముఖ్యమంత్రి, జిల్లాకొక ఎయిర్ పోర్ట్ కడతానంటూ గాలికబుర్లు చెబుతున్నారన్నారు.

రూ.2,324కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల బోర్లు రైతుల కోసం వేయిస్తానని, గతంలో జగన్ రెడ్డి ప్రగల్భాలు పలికారు. ఎన్నిబోర్లువేసి ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారనే వివరాలను సమాచారహక్కు చట్టం కింద తామే సేకరిస్తే, ముఖ్యమంత్రి అసమర్థత, ప్రభుత్వ డొల్లతనం బయటపడింది. వైఎస్సార్ జలకళ పథకం కింద ఎన్ని బోరు బళ్లు కొన్నారని తాము అడిగితే, పంచాయతీరాజ్ శాఖ ఒక్క బండికూడా కొనలేదని చెప్పింది. రాష్ట్రంలో ఈనాలుగేళ్లలో ఎన్ని బోర్లు వేశారని అడిగితే జిల్లాలవారీగా ఇప్పటి వరకు 14,185 బోర్లు వేసినట్టు సమాచార హక్కుచట్టం కింద సమాచారమిచ్చారు. ఇదికూడా తప్పుడులెక్కేనని తేలింది. బోర్లు వేస్తే వాటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. విద్యుత్ శాఖను అడిగితే ఎక్కడా తాము ఎలాంటి కొత్తకనెక్షన్లు ఇవ్వలేదని చెప్పారు. వైఎస్సార్ జలకళ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల దరఖాస్తులు వస్తే, లక్షా80వేల దరఖాస్తుల్ని ఆమోదించినట్టు చెప్పారు. మరి ఆ లెక్కప్రకారమే అయినా లక్షా80వేల బోర్లు వేయాలి. కానీ వేశామని చెబుతున్నవి కేవలం 14,185మాత్రమే. అవికూడా కాగితాలకే పరిమితమని తేలింది.

గతంలో దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి అక్కడ కూడా ఉత్తుత్తిపారిశ్రామిక ఒప్పం దాలుచేసుకొని యువతను ఉద్యోగాలపేరుతో నమ్మించే ప్రయత్నం చేశారన్నారు. పెట్టుబడులు, ఒప్పందాల ముసుగులో యువతను, నిరుద్యోగుల్ని ముఖ్యమంత్రి దారుణంగా వంచించారన్నారు. జగన్‌రెడ్డి అమలుచేసిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం గడపగడపకు మన పోలీసులుగా మారింది. వైఎస్సార్ నకిలీఓట్ల పథకం అమల్లో దేశంలో జగన్ రెడ్డే నంబర్ 1గా నిలిచారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి, అతనిమంత్రులు, ఎమ్మెల్యేలు కొల్లగొట్టిన లక్షల కోట్ల సొమ్ముతో చంద్రబాబు ప్రతి పేద కుటుంబాన్ని ధనిక కుటుంబంగా మారుస్తారన్నారు. దళితులపై దాడులు, మైనారిటీలపై వేధింపులు, బీసీలపై దురాగతాలనే కొత్తపథకాల్ని కూడా జగన్‌రెడ్డి చాలా సమర్థవంతంగా అమలుచేస్తున్నారని ప్రసాద్ ఎద్దేవా చేశారు. దళితుల్ని అడ్డమైన వాళ్లతో తిట్టిస్తూ ఆనందిస్తున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో దళితుల సత్తా ఏంటో తెలుస్తుంది. అప్పులు చేయడానికి ముఖ్యమంత్రి పదవే కావాలా? జగన్‌రెడ్డి స్థానంలో దారిన పోయే దానయ్య ఉన్నా ఇంతకంటే గొప్పగా ప్రజలకోసం బటన్లు నొక్కేవారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ఇప్పటికే జగన్ రెడ్డికి భయం పట్టుకుంది. చంద్రబాబు ఎలా పథకాలు అమలు చేస్తాడని ప్రశ్నిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి లాంటివాళ్లంతా జగన్ ప్రభుత్వంలో జరిగిన దోపిడీ సొమ్ముతోనే ప్రజలకు మేలుచేయవచ్చని తెలుసుకుంటే మంచిది. సలహాదారులకు జగన్ రెడ్డి తగలేస్తున్న వేలకోట్లతో మహిళాశక్తి పథకం అమలు చేస్తాం. పార్టీ రంగులకోసం జగన్ రెడ్డి దుబారా చేసిన వందలకోట్లతో ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. ఇసుక, మద్యం దోపిడీతో ప్రజలనుంచి కొట్టేసిన లక్షకోట్లతో రాష్ట్రంలో ప్రతికుటుంబాన్ని ధనవంతుల్ని చేస్తాం. ఇలా ఏ పథకం ఎలా అమలుచేయాలో మా నాయకుడికి బాగాతెలుసని సప్తగిరి ప్రసాద్ స్పష్టం చేశారు.

# బాకీ తీర్చమన్న చేనేత వ్యాపారిని బట్టలూడదీసి కొడతారా

**- జగన్‌రెడ్డి అరాచక పాలనకు ఇది నిదర్శనం**
**- టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**



**అమరావతి (చైతన్యరథం):** బాకీ తీర్చమన్న చేనేత వ్యాపారిని బట్టలూడదీసి కొట్టడం జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. బడుగు, బలహీనల వర్గాలంటే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి చులకన భావం అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున చేనేత వర్గానికి వైసీపీ ప్రభుత్వం తీవ్ర అవమానం చేసిందన్నారు. జగన్ రెడ్డి అండ చూసుకునే అవినాష్ గుప్తా వంటి రౌడీ మూక పేట్రేగుతున్నారు. ఇది దారుణమైన ఘటన అన్నారు. వైసీపీ నేత అవినాష్ గుప్తా తన వస్త్ర షోరూం ఆలయ సిల్క్స్ ను బతికించుకోడానికి ఎంతటి దారుణాలకైనా వెకకాడబోడని అర్థమవుతోంది. సరఫరా చేసిన సరుక్కి డబ్బు అడగటమే చేనేత వ్యాపారి శశి చేసిన నేరమా? డబ్బు చెల్లించమన్న శశి, కోటం ఆనంద్‌లను అవినాష్ గుప్తా బట్టలూడదీసి నగ్నంగా కూర్చోబెట్టి నీచంగా బూతులు తిడుతూ చితకబాదాడు. వైసీపీ పెద్దల అండ చూసుకొనే అవినాష్ గుప్తా ఇంతలా చెలరేగాడు. చేనేతలు ఎక్కువగా ఉండే మంగళగిరి ప్రాంతంలోనే జగన్‌రెడ్డి కూడా నివాసం ఉంటున్న విషయం గుర్తుంచుకోవాలి. చేనేతలంటే అంత చులకనా? సున్నితంగా వెళ్లి బకాయి అడిగితే అవమానిస్తారా? ఖబడ్దార్ జగన్ రెడ్డీ అని హెచ్చరించారు. రాష్ట్రంలో 47 లక్షలమంది చేనేతలు ఉన్నారు. వివాదాలకు దూరంగా ఉండే చేనేత వర్గంపై ఒక్క పోలీస్ కేసూ లేదు. కదిరి, ధర్మవరం, వెంకటగిరి, ప్రొద్దుటూరు, మంగళగిరి, భీమిలి, గాజువాక వంటి ప్రాంతాల్లో చేనేతలు ఎక్కువగా ఉన్నారు. చేనేతల అభ్యున్నతికి చంద్రబాబు, లోకేష్ ఎంతో చేశారు. రుణమాఫీ, సబ్సిడీ రుణాలు సహా పలు సంక్షేమ కార్యక్రమాలతో చంద్రన్న చేనేతలను ఆదుకుంటే జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ విధానాలతో చేనేత రంగం కుదేలైంది. నేతన్న నేస్తం పేరుతో మోసం చేస్తున్నారు. వైసీపీ పాలనలో ఉపాధి లేక ధర్మవరంలో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకుంటే కనీసం జగన్ పట్టించుకోలేదు. 20 రోజుల క్రితం విజయవాడలో బాకీ వసూలు కోసం వచ్చిన ధర్మవరం చేనేత కార్మికులను గుడ్డలూడదీసి దారుణంగా కొట్టారు. అవమాన భారంతో బాధితుల కుటుంబం ఏమైనా చేసుకుంటే ఎవరిది బాధ్యత అని పంచుమర్తి ప్రశ్నించారు. అవినాష్ గుప్తాకు ఊరంతా అప్పులేనని తెలుస్తోంది. పైగా అతడికి ఆడి కారు కూడా ఉందంట. దొరికిన చోటల్లా అప్పులు చేయడం, బాకీ కట్టమంటే చెలరేగి వ్యవహరించడమే అవినాష్ నీచ చరిత్ర. అవినాష్ గుప్తా సంగతి తెలుగుదేశం పార్టీ తేలుస్తుంది. చేనేతలను తీవ్రంగా అవమానించిన అవినాష్ గుప్తాను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని పంచుమర్తి డిమాండ్ చేశారు.

చైతన్యరథం



# నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాకే జగన్ అక్కడికి వెళ్లాలి

- సొంత నియోజకవర్గంలో రోడ్లు వేయించలేరు..ఇక రాష్ట్రానికేం చేస్తారు?

- అన్నమయ్య ప్రాజెక్ట్ ఎప్పుడు పునర్నిర్మిస్తారో, కడప స్టీల్‌ప్లాంట్ ఎప్పుడు పూర్తవుతుందో సమాధానం చెప్పాలి

- పేదలకు పంచాల్సిన భూమిని తన పార్టీవారికి, భజన బృందానికి దోచిపెట్టడానికి సిద్ధమయ్యారు

- అడ్డగోలుగా భూములు పంచితే న్యాయస్థానాల్ని ఆశ్రయించైనా అర్హులకు న్యాయం జరిగేలా చూస్తాం

- టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి -

**అమరావతి (చైతన్యరథం):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తండ్రి జయంతి సందర్భంగా రెండురోజులు పులివెందుల వెళ్తున్నారని, ముఖ్యమంత్రిగా తన నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాకే అక్కడికి వెళ్లాలని, నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధుల్ని కూడా సక్రమంగా వినియోగించుకోలేని అసమర్థ ముఖ్యమంత్రి అని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్థానంలో ఉండీ, పులివెందుల నియోజకవర్గానికి మంజూరైన రోడ్లను ఎందుకు పూర్తి చేయించలేక పోయారో జగన్మోహన్ రెడ్డి చెప్పాలన్నారు. ఎక్స్‌టర్నలీ ఎయిడెడ్ ప్రాజెక్ట్ కింద పంచాయతీ రోడ్ల నిర్మాణానికి రూ.500 కోట్లు మంజూరైతే, 10 శాతం పనులు కూడా చేయలేదు. సొంత నియోజకవర్గంలోని రహదారుల్ని తనకు ఓట్లేసిన ప్రజలే బాగుచేసుకోవడం ముఖ్యమంత్రికి కనిపించడం లేదా? పులివెందుల నియోజక వర్గంలో రోడ్లు వేయడానికి కాంట్రాక్టర్లు ఎందుకు రావడంలేదు? భయపడి పనులు ఆపేసి ఎందుకు వెళ్తున్నారు? తన పార్టీవారి దోపిడీ, బెదిరింపులు, కమీషన్ల కక్కుర్తికి జడిసే కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని ముఖ్యమంత్రికి తెలియదా? దీనికి ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మూడేళ్లక్రితం మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద రూ.1200కోట్లు మంజూరైతే, ఆ పనులు 10శాతం పూర్తికాలేదు. 2019 నుంచి నేటివరకు పులివెందుల ఆయకట్టులో ఒక్క ఎకరాకు అదనంగా జగన్ రెడ్డి నీళ్లివ్వలేకపోయారు. కేంద్ర ప్రభుత్వ నిధుల్ని కూడా నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించలేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం సిగ్గుచేటు. పేదలకు కడతానన్న 8వేల ఇళ్ల నిర్మాణం ఎంతవరకు వచ్చిందో జగన్ సమాధానం చెప్పాలి. నాలుగేళ్లలో రోడ్లు విస్తరించకుండా పులివెందుల మున్సిపాలిటీ సుందరీకరణకోసం కేటాయించిన రూ.600కోట్లు ఏమయ్యాయి? పులివెందుల నియోజకవర్గానికి కేటాయించిన ఇరిగేషన్ ప్రాజెక్టుల అంచనాలుపెంచి, దోపిడీకి సిద్ధమయ్యారు తప్ప, నాలుగేళ్లలో ఎక్కడా ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాలకు ఉపయోగపడే రాజోలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం ఎప్పుడు పూర్తిచేస్తారో జగన్ సమాధానం చెప్పాలని రామ్‌గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కడపస్టీల్ ప్లాంట్ నిర్మాణంలో జగన్‌రెడ్డి ఒక్క ఇటుకకూడా వేయకుండా ఏ ముఖం పెట్టుకొని ప్రజల్ని ఓట్లు అడుగుతారు? ఏడాదిన్నర క్రితం రాజంపేట నియోజకవర్గంలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్‌ని ఎప్పుడు పునర్నిర్మిస్తారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ప్రాజెక్ట్ కొట్టుకుపోయినప్పుడు సర్వం కోల్పోయిన కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికీ న్యాయం చేయలేదు. ప్రశ్నించే వారిని, ప్రతిపక్షాలను వేధించడానికి వెచ్చించే సమయంలో సగమైనా జగన్మోహన్ రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధిపై పెట్టి ఉంటే బాగుండేదన్నారు.

## న్యాయస్థానాల్ని ఆశ్రయించైనా అర్హులకు న్యాయం జరిగేలా చూస్తాం.

భూమిలేని నిరుపేదలకు భూమిని కేటాయిస్తామన్న జగన్, వైసీపీ కండువా వేసుకున్నవారికి, తన పార్టీకి ఓటేసే వారికే భూములు కట్టబెట్టే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని రామ్‌గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. అసైన్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించకుండా, అనర్హులకు భూములు కట్టబెట్టడంపై ముఖ్యమంత్రి ఏంసమాధానం చెబుతారు? వైసీపీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వారి కుటుంబ సభ్యులకు భూములు కేటాయించడానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సంతకాలు పెట్టడం సిగ్గుచేటు. ముఖ్యమంత్రి అడ్డగోలుగా తనకు నచ్చినవారికి భూములు పంచుతానంటే చూస్తూ ఊరుకోం. దానిపై న్యాయస్థానాలను ఆశ్రయించైనా అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూస్తాం. అధికార యంత్రాంగం భూముల పంపిణీపై నిజాయితీతో వ్యవహరించాలని కోరుతున్నాం. కడప జిల్లా కలెక్టర్, సీ.సీ.ఎల్.ఏ చట్టప్రకారం పనిచేసి, అసైన్‌మెంట్ కమిటీ నియమ నిబంధనల ప్రకారం నడుచుకొని, అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అహంకారంతో జగన్మోహన్ రెడ్డి తనపార్టీవాళ్లకు, తన భజన బృందానికి భూములు పంచితే టీడీపీప్రభుత్వం రాగానే వాటన్నింటినీ వెనక్కుతీసుకొని అర్హులకు పంచుతామని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి నియోజకవర్గంలో అట్టహాసంగా ప్రారంభించిన చేపల మార్కెట్ ఎత్తేసేపరి స్థితికి వచ్చింది. రూ.2.50కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేయడం తప్ప, దానివల్ల ప్రజలకు ఒరిగిందేమీలేదు. రాయలాపురం గ్రామంవద్ద బ్రిటీష్ హయాంలో నిర్మించిన బ్రిడ్జిని కూల్చేసి, సాధారణ బ్రిడ్జినే నిర్మిస్తున్నారు గానీ, కేబుల్ బ్రిడ్జ్ నిర్మించడంలేదు. తన నియోజకవర్గంలో రోడ్లువేయడానికి కాంట్రాక్టర్లు ఎందుకు ముందుకురావడంలేదో ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంకింద మూడు సంవత్సరాల క్రితం 214 కిలోమీటర్ల రోడ్డు మంజూరైతే, ఈశ్వర్ రెడ్డి అండ్ కంపెనీకి పనులు కట్టబెట్టారు. మూడేళ్లైనా రెండు మీటర్ల రోడ్డు కూడా వేయలేదు. ఇటీవల జిల్లాపరిషత్ సమావేశంలో ఇతర వేదికలపై నేను మాట్లాడితే, ఆ కాంట్రాక్ట్ సంస్థకు ఒకప్యాకేజీకి రూ. 10 లక్షలు, మరోప్యాకేజీకి రూ.15లక్షల జరిమానా వేశారు. జరిమానాలువేస్తే సమస్య పరిష్కారమవుతుందా? ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే, రాష్ట్రంలో ఏం చేస్తారు? కేంద్ర ప్రభుత్వం రోడ్లువేయడానికి ఇచ్చిన నిధుల్ని దుర్వినియోగంచేశారు కాబట్టే, కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడంలేదు. ముఖ్యమంత్రిని నమ్ముకుంటే లాభం లేదనుకునే ప్రజలు వారి సొంత ఖర్చుతో రోడ్ల మరమ్మతులకు సిద్ధమయ్యారని రామ్‌గోపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

# ప్రసన్న రాజకీయ జీవితం ఇంతటితో ముగిసినట్లే

- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి

**కోవూరు (చైతన్యరథం):** ప్రసన్నకుమార్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే, నాలుగుసార్లు టీడీపీ భిక్షతోనే గెలిచారని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి అవినీతి గురించి లోకేష్ మాట్లాడితే చేయలేదని నిరూపించుకోకుండా, నోరుపారేసుకున్నంత మాత్రాన సచ్ఛీలురు కాబోరన్నారు. నెల్లూరు జిల్లా కోవూరులో లోకేష్ యువగళం పాదయాత్ర ప్రదేశంలో శుక్రవారం శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. లోకేశ్ యువగళం పాదయాత్ర ఇప్పటికి 51 నియోజకవర్గాల్లో పూర్తయింతే, ఏ నియోజకవర్గంలోనూ రానంత విశేష స్పందన కోవూరులో టీడీపీ యువనేతకు వచ్చిందన్నారు. ఈ స్థాయిలో ప్రజాస్పందన రావడానికి వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి బాగోతం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నుంచి చెన్నై క్లబ్ వరకు అందరికీ తెలుసునన్నారు. నాలుగుసార్లు తెలుగుదేశం భిక్షతోనే




ఎమ్మెల్యేగా గెలిచిన విషయం ప్రసన్నకుమార్‌రెడ్డికి గుర్తులేకపోయినా, ప్రజలు మర్చిపోలేదన్నారు. పగలు జనం ముందు రెచ్చిపోయి మాట్లాడటం..రాత్రి కాగానే ఎవరూ చూడకుండా వెళ్లి కాళ్లు పట్టుకోవడం ప్రసన్నకుమార్ రెడ్డికి బాగా అలవాటైన పనేనన్నారు. గతం మర్చిపోయి, ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం తగదన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి రాజకీయ జీవితం ఇంతటితో ముగిసినట్టేనన్నారు. గతంలో కండలేరు నీళ్లు చిత్తూరుకు పోనీయకూడదని రోడ్డెక్కారు.. మిమ్మల్ని నమ్మి రైతులు మీ పక్కన చేరగానే ఛలో విజయవాడ అని హడావుడి చేసి ఒంగోలు వరకు రాగానే కాళ్లు బొబ్బలెక్కాయి ఇక నడవలేనని డ్రామాలాడారు.. చిలకలూరిపేట వద్దకు వచ్చి చివరకు కనిపించకుండా పోయారు. మిమ్మల్ని నమ్మిన రైతులు నిండా మునిగారని శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. మిమ్మల్ని లోకేశ్ బూతులు తిట్టలేదు..మీ అవినీతి గురించి చెప్పారు. చేతనైతే చేయలేదని నిరూపించుకోవాలి, అంతేగానీ నోరుందని పారేసుకున్నంత మాత్రాన సచ్ఛీలురు కాబోరు.. అలాఅని ఎక్కువగా మాట్లాడితే మేం ఊరుకోబోమని

# ప్రసన్న నోరు, భాష అదుపులో పెట్టుకోవాలి




**- అవినీతికి పాల్పడ్డారని లోకేశ్ అంటే ఎగిరెగిరి పడుతున్నారు -**

**- గతంలో మీ నాయకుడు చంద్రబాబుని అన్న మాటలు మర్చిపోయారా? -**

**- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి -**

కోవూరు (చైతన్యరథం): కోవూరు శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎన్నిసార్లు ఎమ్మెల్యే అయినా ఆయన పద్ధతి, ప్రవర్తన, మాట తీరు ఏదీ మారలేదని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. లోకేశ్ ప్రసన్న అవినీతి బాగోతాన్ని లోకేష్ బయటపెట్టడంతో చెలరేగి మాట్లాడుతున్నారన్నారు. నెల్లూరు జిల్లా కోవూరు లో లోకేష్ యువగళం పాదయాత్ర ప్రదేశం నుండి సోమిరెడ్డి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్‌రెడ్డి రూ.1500 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని లోకేశ్ చెప్పారు. ఆయన చెప్పిన లెక్క తప్పు అయితే, ఈ నాలుగేళ్లలో ఎంత తిన్నారో ప్రసన్నకుమార్‌రెడ్డే ప్రజలకు చెప్పొచ్చుకదా! నీకు రాజకీయ జీవితం ఇచ్చిన నాయకుడి మనవడు.. కొడుకుని అరేయ్..తురేయ్ అనే స్థాయికి వచ్చారా ప్రసన్నకుమార్ రెడ్డీ అని ప్రశ్నించారు. తన అవినీతి గురించి లోకేశ్ మాట్లాడాడని ఎగిరిపడు తున్న ప్రసన్నకుమార్ రెడ్డికి గతంలో చంద్రబాబుని జగన్‌మోహన్‌రెడ్డి అన్న మాటలు, ఆయనపై చేసిన అవినీతి ఆరోపణలు గుర్తులేవా అని అడిగారు.

మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడిని అన్న మాటలకు మేమేం చేయాలి. చంద్రబాబు రూ.6 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాడు అని అవాస్త వాలతో పుస్తకం ముద్రించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా మీరు చేసిన ఆరోపణలపై ఏమైనా రుజువు చేయగలిగారా అన్నారు. మీ నాయకుడు ప్రజలనుంచి కొట్టేసిన సొమ్ము రూ.43వేల కోట్లని సీబీఐ, ఈడీ తేల్చాయి. 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన వారి పక్కనుండి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకుంటామను కుంటున్నావా? లోకేశ్ లాంటి ఉన్నత విద్యావంతు డిని, సంస్కారవంతుడిని నోటికొచ్చినట్టు మాటలం టారా? ప్రసన్నకుమార్ రెడ్డి గ్రావెల్, ఇసుక అమ్ముకోకుండానే నాలుగేళ్లలో వందల కోట్లు సంపాదించారా? నాకు ఇవ్వాల్సిన సీటుని నీకు ఇచ్చిన తెలుగుదేశం పార్టీని దుర్భాషలాడతారా? రాజ కీయ జీవితం ఇచ్చిన వారిపై నోరు పారేసుకోవ డానికి సిగ్గు, పద్ధతి ఉండ క్కర్లేదా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. ప్రసన్న కుమార్ రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారన్నారు.

### నీ తండ్రి సంస్కారం లేకుండా ఎప్పుడూ మాట్లాడలేదు

1978లో మా మేనమామ శ్రీనివాసులు రెడ్డి (ప్రసన్నకుమార్ రెడ్డి తండ్రి) ఎమ్మెల్యేగా గెలిస్తే, చిన్న మంత్రి పదవి ఇచ్చారు. చెన్నారెడ్డి రాగానే అదీ పీకేశారు. తెలుగుదేశం పార్టీ వచ్చాక శ్రీనివాసరెడ్డి రాష్ట్రస్థాయిలో ఒకవెలుగు వెలిగారు. శ్రీనుమామ బహిరంగ సభల్లో ఎన్నిసార్లు మాట్లాడినా మీలాగా సంస్కారం లేకుండా మాట్లాడలేదని సోమిరెడ్డి గుర్తు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి అనే దానికంటే పదింతలు మేం అనగలం.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.

రాజకీయాల్లో నీతి, నిజాయితీతో ప్రజల కోసం బతకాలి. అలా బతకడం ప్రసన్నకుమార్ రెడ్డికి చేతగాదని అర్థమైంది. బుచ్చిరెడ్డిపాలెంలో లోకేశ్ బహిరంగసభ చూశాక ప్రసన్నకుమార్ రెడ్డికి నిద్ర పట్టలేదు. లోకేశ్ ప్రజల్లో స్టార్ హీరో అయ్యారు. లోకేశ్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి మతిభ్ర మించి పిచ్చిపట్టినట్టు మాట్లాడుతు న్నారన్నారు. 2009లో టీడీపీ నుంచి ఎమ్మెల్యే అయ్యి చంద్రబాబు లాంటి మహానాయకుడు.. రాజశేఖర్ రెడ్డి లాంటి చెత్తనాయకుడు లేడన్నారు. సరిగ్గా పదిహేనురోజుల తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కండువా కప్పించుకొని చంద్రబాబుని తిట్టిన విషయాన్ని సోమిరెడ్డి గుర్తు చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు ముఖ్యం కాదు. జనం కోసం ఎలా బతికారు... ఎంత నీతి నిజాయితీగా బతికారన్నదే ముఖ్యం. మీకు, మీ నాయకుడికి అలా బతకడం చేతగాదని అర్థమైందన్నారు.

# అవినీతిపై వాస్తవాలు బయటపెడితే ప్రసన్నకు ఉలుకెందుకు?

**2019కి ముందు బీద అరుపులు. నేడు హైదరాబాద్‌లో పెద్దప్యాలెస్ ఎలా కడుతున్నారు?**

**- కోవూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేశ్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి**



అమరావతి (చైతన్యరథం): నెల్లూరు జిల్లా కోవూరు వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అవినీతి గురించి, రూ.1500 కోట్ల దోపిడీ గురించి నియోజకవర్గంలో చిన్నపిల్లల్ని అడిగినా చెబుతారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేశ్ రెడ్డి, మాజీఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రదేశంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు ఇసుక రీచ్ లనుంచి రోజూ వందలాది లారీల ఇసుక తరలిపోతోంది. అదంతా ఎటుపోతోందో ప్రజలకు ప్రసన్నకుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కోడిగుడ్లు కాకులు ఎత్తుకు పోయాయని చెప్పినట్టే ఇసుక లారీలు కూడా కాకులు ఎత్తుకెళ్లాయంటారా అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం, కొడవలూరు మండలాలనుంచి రోజూ వందలాది గ్రావెల్ లారీలు ఎటుపోతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. గ్రావెల్ దోపిడీపై తాము లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తే, విజిలెన్స్ విభాగం విచారణ జరిపి, రూ.100 కోట్లకుపైగా విలువైన గ్రావెల్‌ను కనిగిరి రిజర్వాయర్ నుంచి మాయం చేశారని తేల్చింది. మైనింగ్ శాఖకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాకే గ్రావెల్ దోపిడీ ఆగింది. 2019 వరకు ఉన్న పాలతిప్ప ఏమైంది? గ్రావెల్ తవ్వకాలు జరిపిన ప్రాంతాలకు ఎమ్మెల్యే వస్తే, ఆయన ఏ స్థాయిలో తవ్వకాలు జరిపించారో కళ్లకు కట్టినట్టు చూపిస్తామన్నారు.

### ప్రసన్నకుమార్‌రెడ్డి వచ్చాకే గంజాయి, కల్తీ మద్యం అమ్మకాలు పెరిగాయి.

ఇందుకూరుపేట మండలంలో రెండుట్రాక్టర్లలో దొరికిన కల్తీమద్యం, కోవూరులోని కొన్ని కళాశాలల్లో గంజాయి ఎక్కడినుంచి వచ్చాయో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని దినేశ్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గం ఆవిర్భవించిన ప్పటినుంచీ ఏనాడూ లేని గంజాయి, ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాకే ఎక్కడపడితే అక్కడ దొరుకుతోంది. క్రికెట్ బెట్టింగులు, పేకాటకేంద్రాలు, పోలీస్ స్టేషన్లనుంచి నెలానెలా వసూళ్లు.. ఇవన్నీ ఎవరికోసం ఎవరు చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. మీ దోపిడీ గురించి లోకేశ్ చెప్పింది నూటికినూరుశాతం నిజం. మీ తండ్రిని లోకేశ్ ఏమీ అనలేదు. అలాంటి వ్యక్తి కొడుకువని చెప్పడానికే సిగ్గేస్తోంది. మీ తండ్రి విగ్రహం ప్రారంభోత్సవానికి వెళ్లని మీరు, మీ తండ్రిగురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుంది. లోకేశ్ తాను ఎప్పుడు, ఎక్కడ చదివింది.. చాలా స్పష్టంగా చెప్పారు. ఆయన చదువుకునే వయసులో విహారయాత్రలో దిగిన ఫోటోల్ని ఇంక ఎంతకాలం చూపించి మాట్లాడతారని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లో పెద్దప్యాలెస్ కట్టే స్థాయికి ఎలా వచ్చారు?

2019వరకు బీదఅరుపులు అరిచిన ప్రసన్నకుమార్ రెడ్డి జేబులు నేడు గలగల లాడటంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో పెద్దప్యాలెస్ నిర్మించే అంత సొమ్ము ప్రసన్నకుమార్ రెడ్డికి ఎక్కడినుంచి వచ్చిందని వైసీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. ఆస్తి పత్రాలన్నీ లోకేశ్ ముందు పెడతానంటున్న ప్రసన్నకుమార్‌రెడ్డి, తనకు వచ్చే నల్లధనం వివరాల్ని కూడా బహిర్గతపరచాలి.

ఏపి మార్గాల్లో నెలనెలా తనకు ఎంతవస్తుందో చెప్పాలి. క్రికెట్ బెట్టింగ్, గంజాయి, కల్తీమద్యం అమ్మకాలతో కొల్లగొట్టిన వేలకోట్లసొమ్ము ఎటుపోయిందో చెప్పాలి. మైపాడు బీచ్‌లో కట్టిన రిసార్ట్స్, విడవలూరు మండలం రామతీర్థంలో కట్టిన బీచ్ రిసార్ట్స్ ఎవరి హయాంలో నిర్మించారో తెలియని నువ్వు ఎమ్మెల్యేవా ప్రసన్నకుమార్ రెడ్డి? కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తే, అది చంద్రబాబు హయాంలో కట్టినట్టు కాదా? కేంద్రప్రభుత్వం పర్యాటకశాఖకు ఇచ్చిననిధులకు కొన్ని, చంద్రబాబు హయాంలో మరికొంత జోడించి పర్యాటకుల కోసం నిర్మించిన రిసార్ట్స్‌ను, జగన్ రెడ్డి వచ్చాక పూర్తిగా ఎందుకూ పనికిరాకుండాచేశాడు.

చైతన్యరథం

# భవిష్యత్‌కు గ్యారంటీ యాత్రకు బ్రహ్మరథం

## వైకాపా తీరును ఎక్కడికక్కడ ఎండగట్టిన టీడీపీ నేతలు





**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను నేతలు వివరించారు.**

**నేటి (08-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రల వివరాలు**

**జోన్-1:**

విజయనగరం పార్లమెంట్‌లోని బొబ్బిలి నియోజకవర్గంలో పెర్మాలి గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:**

విజయవాడ పార్లమెంట్‌లోని మైలవరం నియోజకవర్గం పైలాన్ పాయింట్ గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4 :**

రాజంపేట పార్లమెంట్‌లోని పుంగనూరు నియోజకవర్గంలో గుడిసిబండ టోల్ ప్లాజా నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-1లో..**

రాజాం నియోజకవర్గంలో మాజీ మంత్రి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కోండ్రు మురళీమోహన్, ఉత్తరాంధ్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్సు యాత్రలో భాగంగా ఉదయం 10 గంటలకు పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొబ్బిలి రోడ్ లో చర్చ్ పక్కన నాయకులతో కలిసి ప్రజా సమస్యలపై సమావేశం నిర్వహించారు. రాజాం ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గుంతలమయం అయిన పాలకొండ రోడ్‌ని సందర్శించారు. పొనుగుటి వలస మీదుగా సంతకవిటి మండలంలో బొద్దూరు, గుల్ల సీతారాంపురం గ్రామాల్లో మహిళలతో హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. రేగిడి ఆమదాలవలస మండలం సోమరాజుపేట, అంబకండి, ఉంగరాడ మీదుగా ఉంగరాడ మెట్ట దగ్గర గల రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించారు. రేగిడి ఆముదాలవలస మండలం ఉంగరాడ మెట్ట మీదుగా తునివాడ, కందిస, జోడుబందల జంక్షన్ మీదుగా వంగర మండలం మడ్డు వలస రిజర్వాయర్ ని సందర్శించి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. వంగర మండల కేంద్రంలో మహిళలతో హారతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వంగర నుంచి అరసాద లో మహిళల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. రేగిడి ఆమదాలవలస మండలంలో ఉనుకూరు గ్రామంలో మహిళల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజాం రూరల్‌లో గురవాం గ్రామంలో హారతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒమ్మి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు

మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, శ్రీకాకుళం పార్లమెంటు ప్రెసిడెంట్ కూన రవికుమార్, బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు సురాడ చంద్రమోహన్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి, రాజు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ, గొంప కృష్ణ (రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి), రాజాం నియోజక వర్గంలో ఉన్న నాలుగు మండలాల టౌన్, మండల పార్టీ అధ్యక్షులు, నాలుగు మండలాల టౌన్ ముఖ్య నాయకులు, వివిధ కమిటల్లో ఉన్న నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**జోన్ 2లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ జోన్-2 టీడీపీ చైతన్య రథయాత్ర శుక్రవారం కాకినాడ సిటీ నియోజకవర్గంలో నిర్వహించారు. కాకినాడ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) ఆధ్వర్యంలో ఇంద్రపాలెం వంతెన వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బస్సుయాత్రను



ప్రారంభించారు. జిల్లా పరిషత్ సెంటరులో టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్, గోదావరి కళాక్షేత్రం, సైన్స్ సెంటర్, సంజయ్ నగర్ డంపింగ్ యార్డ్, పర్లోవపేట టిడ్కో ఇళ్ళు, దుమ్ములపేట స్థలాలను సందర్శించి సెల్ఫీలు తీశారు. అనంతరం సాంబమూర్తి నగర్ లోని విఎస్ఆర్ కళ్యాణ మండపం వరకూ చైతన్యరథ యాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మీ అందరి పైనా ఉందన్నారు. సంక్షేమ పథకాలకు దేశంలో శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. నాడు ఎన్టీఆర్ తిండి, బట్ట, ఇల్లు ప్రతి పేదవాడి సంక్షేమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ఆ తరువాత చంద్రబాబు ప్రతి పేదవాడూ ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో మరిన్ని సంక్షేమ పథకాలు సృష్టించారని తెలిపారు. టిడిపి హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను వైసీపీ పాలనలో రద్దు చేశారని విమర్శించారు. జగన్ దోచుకున్న అక్రమ ఆస్తులను వెనక్కు తెచ్చి, ప్రభుత్వ నిధుల దుబారాను అరికట్టి, సంపద సృష్టించి సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తామని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే మహిళలు, యువత, రైతులు, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఈ మినీ మేనిఫెస్టోలో హామీలిచ్చామని చెప్పారు. టిడిపి హయాంలో అభివృద్ధిలో దేశంలోనే ఏపీ ఐదవ స్థానంలో ఉంటే ఇప్పుడు అట్టడుగు స్థాయికి పడిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సంక్షేమానికి టిడిపి ఎప్పుడూ పెద్దపీట వేస్తుందన్నారు. మినీ మేనిఫెస్టోలో తల్లికి వందనం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళలకు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు నెలకు రూ.1500 ఇస్తామని తెలిపారు. యువతకు రూ.3000 నిరుద్యోగ భృతి, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని ఆయన ప్రకటించారు. రైతులకు అన్నదాత, బీసిలకు రక్షణ చట్టం గురించి వివరించారు. రాష్ట్రమంతా ప్రజలు టిడిపికి ఓట్లేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గత నాలుగేళ్లలో 3.5 లక్షల కోట్లు జగన్ అక్రమంగా ఆర్జించారని ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలు ముసుగులో ప్రజాధనాన్ని జగన్ దోచుకున్నారని విమర్శించారు. పులివెందుల ప్రజలు సైతం ఈవేళ జగన్ పాలనను ఛీకొడుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ రెడ్డికి సిఎం కుర్చీ కాదు కదా.. పులివెందుల ఎమ్మెల్యే పదవి కూడా దక్కదని యనమల చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన కాకినాడ సిటీ టిడిపి ఇంఛార్జి వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కారణంగా కాకినాడ పరువు పోతోందన్నారు. టిడిపి పాలనలో స్మార్ట్ సిటీగా కాకినాడను అభివృద్ధి చేసుకుంటే వైసీపీ హయాంలో కాకినాడ గంజాయి కేంద్రంగా మారిందని ఆరోపించారు. ద్వారంపూడి బూతులతో కాకినాడ సిటీ పరువు పోతోందన్నారు. కాకినాడ వైసీపీ నాయకుడొకరు అరాచకాలకు పాల్పడుతున్నారని ఈనాడు దినపత్రికలో రాస్తే ఎమ్మెల్యే ద్వారంపూడి భుజాలు తడుముకున్నాడని ఎద్దేవా చేశారు. ఈనాడు రాతలు నిరూపించాలని రామోజీరావుకు చంద్రశేఖర రెడ్డి సవాల్ విసరడాన్ని తప్పుబట్టారు. రామోజీరావు వరకూ ఎందుకు? చంద్రశేఖర రెడ్డి నాతో చర్చకు రా.. అని కొండబాబు సవాల్ చేశారు.

16లో..

# భవిష్యత్‌కు గ్యారంటీ యాత్రకు బ్రహ్మారథం

**15వ పేజీ తరువాయి...**

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజలు వైసీపీ పాలనతో విసిగిపోయి టిడిపికి ఓట్లేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. కాకినాడ టిడిపికి కంచుకోట అని చెప్పారు. టిడిపి హయాంలోనే కాకినాడ పట్టణం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. నాలుగేళ్లుగా కాకినాడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ఒక్క ఛాన్స్ అడిగిన జగన్ హామీలతో మోసపోయామని చెప్పారు. ఈ మోసకారి జగన్ పాలనకు చరమగీతం పాడి చంద్రబాబును అధికారంలోకి తీసుకురావాలని, కాకినాడ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన కోరారు.

కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో గుర్తించిన అంశాలతో అన్ని వర్గాల కష్టాలు తీర్చేందుకు టిడిపి మినీ మేనిఫెస్టో రూపొందించిందని ఆయన చెప్పారు. టిడిపి మినీ మేనిఫెస్టోలో అంశాలు వైసీపీ పథకాలు కాపీ కొట్టామని పేటిఎం బ్యాచ్ చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. సంక్షేమ పథకాలు పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుండి అని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు తేడాను ఆయన వివరించారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకతను నవీన్ కుమార్ వివరించారు.

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు. మే నెలలో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పంటను కొనుగోలు చేయకుండా రైతులను వేధించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. మత్స్యకారుల పొట్టకొట్టి దోచుకుంటున్న జగన్ రెడ్డికి గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

ఈ సభలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, అయితాబత్తుల ఆనందరావు, పిల్లి అనంతలక్ష్మి, దాట్ల బుచ్చిబాబు, కాకినాడ జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధులు మోకా ఆనందసాగర్, సరిపెల్ల రాజేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్, డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు కటకంశెట్టి ప్రభాకర్, కాలా సత్తిబాబు, నాగిడి నాగేశ్వరరావు, కాకినాడ నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బోళ్ళ కృష్ణమోహన్, ఎంఎ తాజుద్దీన్, పేరాబత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి యేసుదాసు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, అప్పారావు, నృశింహదేవర విశ్వనాథం, మందాల గంగ సూర్యానారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, అంబటి చిన్న, ఉండవల్లి వీర్రాజు, తెలుగుమహిళ నాయకులు తుమ్మల సుజాత, కలగా శివరాణి, మల్లిపూడి దీపిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -3లో..**

భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో జరిగింది. ఉదయం గంపలగూడెం వినగడప వద్ద తెలుగుదేశం పార్టీ రథయాత్ర నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి శావల దేవదత్ అధ్వర్యంలో ప్రారంభమైంది. వినగడపలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అక్కడ నుండి కూలిపోయిన కట్టలేరు బ్రిడ్జిని సందర్శించి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం ర్యాలీగా తోటమూల సెంటర్ కి వచ్చిన టిడిపి నాయకులు పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, మాజీ జెడ్పి చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, మాజీ ఎమ్మెల్యే స్వామి దాస్, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవదత్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, నియోజకవర్గ పరిశీలకులు చిట్టబత్తిన చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోటమూల సెంటర్లో రచ్చబండ వేదికగా మాట్లాడుతూ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక మ్మెల్యే రక్షణనిధి కట్టలేరు బ్రిడ్జి కట్టలేరన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక పోవడం వల్ల సుమారు రెండు జిల్లాల్లో 100 గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా చైతన్య బస్సు యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నామన్నారు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే కట్టలేరు మీద బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్కడ నుండి తోటమూల రింగ్ సెంటర్ వద్ద రచ్చబండ నిర్వహించి ప్రసంగించారు,

తిరువూరు మండలం, సూరవరం గ్రామంలో పత్తి రైతు వెంకటేశ్వరరావుతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తిరువూరు మండలం, పీటీ కొత్తూరు లో జగనన్న కాలనీలను పరిశీలించారు. జగనన్న కాలనీలు కావు.. ఇవి జగనన్న మురికి కూపాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ విమర్శించారు. జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ఎమ్మెల్యేలు వేలకోట్లు దోచుకున్నారన్నారు. సిబిఐ విచారణ చేస్తే చాలా మంది ఎమ్మెల్యేలు జైలుకు వెళతారన్నారు. తిరువూరు పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఎ కొండూరు మండలం మామిడి మార్కెట్ యార్డులో ఎస్టీ సామాజికవర్గం వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విసన్నపేట మండలం పల్లెనిద్ర బస్సు యాత్ర టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది.

17లో..














# భవిష్యత్‌కు గ్యారంటీ యాత్రకు బ్రహ్మారథం

16వ పేజి తరువాయి...

**జూన్ 4లో..**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమం చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలమనేరులో విజయవంతమైనది. పలమనేరు పట్టణ సమీపంలోని గంటాఊరు వద్దనున్న ఆంజనేయస్వామి అలయంలో ప్రత్యేక పూజల అనంతరం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి యాత్రను ప్రారంభించారు. మొదట స్థానిక మార్కెట్ కమిటీ అవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్పు చేయడాన్ని ఖండిస్తూ సెల్ఫీఫోటో తో వైకాపా తీరును ఆయన ఎండ కట్టారు. అనంతరం మర్కాజ్ కాంప్లెక్స్ వద్ద గత ప్రభుత్వ హయాంలో రూ.కోటిలతో మంజూరైన షాదీమహల్ పనులు ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పునాదులకే పరిమితం కావడాన్ని చూపుతూ సెల్ఫీ ఫోటోతో నిరసన వ్యక్తం చేశారు. తదనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో టీడీపీ హయాంలో నిర్మించిన అన్న క్యాంటీన్ సందర్శించి దుస్థితిలోనున్న క్యాంటీన్ ఫోటోలను తీసి ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఇక మదనపల్లి రోడ్డులో గత ప్రభుత్వ హయాంలో బిసి భవనానికి భూమి పూజ చేసిన ప్రాంతాన్ని సందర్శించి సెల్ఫీ ఫోటోతో ఆ స్థలం యొక్క దుస్థితిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి పట్టణ సమీపంలోని నాగమంగళం వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. కొలమాసనపల్లె పంచాయతీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీమంత్రి పరసారత్నం, తిరుపతి జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, హేమలత, పూతలపట్టు ఇన్చార్జ్ మురళీ మోహన్, రైల్వే కోడూర్ ఇన్ఛార్జి నరసింహ ప్రసాద్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి, వీ.కోట,పలమనేరు మండలం మరియు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జూన్ 5లో..**

కర్నూలు పార్లమెంట్, మంత్రాలయం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జి పి.తిక్కా రెడ్డి పార్లమెంట్ పరిధిలోని ముఖ్యనాయకులు, స్థానిక నాయకులతో కలిసి బస్సుయాత్రను ప్రారంభించారు. యాత్ర ప్రారంభించిన అనంతరం తారాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బహిరంగ సభకు భారీ ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం రంగాపురం గ్రామంలో పార్టీ జెండాను అవిష్కరించిన అనంతరం అక్కడికి చేరిన ప్రజలకు మిని మేనిఫెస్టో గూర్చి నాయకులు వివరించారు. చిన్నకదుబూరు గ్రామంలో బి.సి నాయకులతో సమావేశం నిర్వహించారు. యాత్ర పెద్దకదుబూరు గ్రామానికి చేరిన తర్వాత గ్రామంలో వాల్మికి విగ్రహానికి నాయకులు పూల మాలలు వేపి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా నాయకులు పి.తిక్కా రెడ్డి, బి.తి.నాయుడు, కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కె.ఇ.ప్రభాకర్, కె.మీనాక్షి నాయుడు, నరవ రమాకాంత్ రెడ్డి, ఎన్.శశికళ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చర్యలను ఎండగడుతూ ఇటీవల తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు, యం.ఎల్.సి బి.టి.నాయుడు, కర్నూలు, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి వైకుంటం ప్రభాకర్ చౌదరి, పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజి మంత్రివర్యులు కె.ఇ.ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జీలు కె.ఇ.శ్యాం కుమార్ (పత్తికొండ), ఆకేపోగు ప్రభాకర్ (కోడుమూరు), కె.మీనాక్షి నాయుడు (ఆదోని) రాష్ట్ర పార్టీ కార్యదర్శి పి.జి.నరసిమ్హులు యాదవ్, మంత్రాలయం నియోజకవర్గం ముఖ్య నాయకులు పి.శ్రీనివాస రెడ్డి, ఆదోని నియోజకవర్గం ముఖ్య నాయకులు కె.ఉమాపతి నాయుడు, పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి పి.దివాకర్ రెడ్డి, పి.జి.రాంపుల్లయ్య యాదవ్, మాజి ఫుడ్ కార్పోరేషన్ సభ్యురాలు గుడిసె క్రిష్ణమ్మ, పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణుడు (బి.సి సెల్) షేక్ ముంతాజ్ (మహిళా) రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు నరవ రమాకాంత్ రెడ్డి, అడివప్ప గౌడ్, ఎన్.శశిరేఖ, మల్లికార్జున, మొదలగు వారితో పాటు అన్ని మండలాల మండలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











# గిరిజనులను రోడ్డుపాలు చేస్తున్న జగన్‌రెడ్డి





- సంక్షేమ పథకాలు రద్దు చేసి, సామాజికంగా అణగదొక్కుతారా?
- విజయవాడలో ఎస్టీ సెల్ నేతలపై పోలీసుల జులుం
- గిరిజనుల సంపద దోచుకుంటున్న జగన్ రెడ్డికి బుద్ధి చెబుతాం
- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ ఎస్టీ సెల్ నేతలు

**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్రంలో గిరిజనులకు సంక్షేమ పథకాల్లో అర్హత ఉన్నప్పటికీ అవి సక్రమంగా అందడం లేదని, విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థికంగా వెనుకబాటుకు గురౌతున్న గిరిజనలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అణగదొక్కాలనే ప్రయత్నం చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎం. ధారు నాయక్ మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం 16 గిరిజన సంక్షేమ పథకాలు రద్దు చేశారని, గిరిజన ప్రాంతాల్లో నేటికి సరైన వైద్యం అందక పలువురు గిరిజనలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. గిరిజన సబ్ ప్లాన్ నిధులు వేల కోట్లు ప్రభుత్వం పక్కదారి పట్టించడమే కాకుండా... గిరిజనుల సంపదను జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుందని ధారు నాయక్ మండిపడ్డారు. శుక్రవారం టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేల దొన్నుదొర ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నేతలు వైసీపీ పాలనలో గిరజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై కమీషనర్‌కి వినతి పత్రం ఇచ్చేందుకు విజయవాడలోని కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఎస్టీ సెల్ సభ్యుల్ని పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం ఎం.ధారు నాయక్ మాట్లాడుతూ... ఉన్నత ఉద్యోగాల శిక్షణ కోసం తీసుకొచ్చిన్న ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని, నైపుణ్య శిక్షణాభివృద్ధి పథకాన్ని పునరుద్దరించాలని, గిరిపుత్రిక కళ్యాణ పథకానికి పదవ తరగతి అర్హత నిబంధనను తొలగించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసినట్లుగానే అమలు చేయాలని, 60% కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇచ్చే ట్రైకార్ రుణాలను పునరుద్ధరించాలని, గిరిజనుల కోసం ప్రత్యేకంగా డీఎస్సీ నిర్వహించాలని, గిరిజన కుటుంబాల్లోని గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించే ఫుడ్ బాస్కెట్ పథకాన్ని పునరుద్దరించాలని ధారు నాయక్ డిమాండ్ చేశారు. అటవీ చట్టం-1882, భారతీయ అడవుల చట్టం-1927, ఏపీ ఫారెస్ట్ యాక్ట్ -1967, గిరిజన అటవీ హక్కుల చట్టం-2006 లాంటి చట్టాలను నిర్వీర్యం చేస్తూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ చేస్తూ, Panchayat Extension to Scheduled Areas (PESA) Actను ఉల్లంగిస్తూ 2 లక్షల ఎకరాల పోడు భూములను బడా పారిశ్రామిక వేత్తలకు ధారదత్తం చేయడాన్ని తప్పుబట్టారు. గ్రావిటీ ద్వారా నీరందించే పథకాలు, పట్టణాల్లో నివసించే గిరిజనులకు జగ్జీవన్ జ్యోతి పథకాన్ని దూరం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహారశుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టే గిరిజనులకు పారిశ్రామిక రాయితీలు, ఏజెన్సీ కొండ ప్రాంతాల్లో సైతం సమాచారం అందించే గిరినెట్ పథకం, పిల్లలకు పోషకాహారం అందించే గిరిగోరుముద్ద రద్దు, కాఫీ విస్తరణ పథకం,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి గిరిజనులకు మేలు చేసే పథకాలను రద్దు చేయడాన్ని తప్పుబట్టారు. చంద్రబాబు నాయుడు గిరిజనుల సంక్షేమానికి, సామాజికాభివృద్ధికి తోడుగా నిలిస్తే.. జగన్ రెడ్డి అన్నీ రద్దు చేసి గిరిజనుల జీవితాలను రోడ్డుపాలు చేస్తున్నారంటూ ఎస్టీ సెల్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే పోలీసులతో అరెస్టు చేయడం జగన్ రెడ్డి పిరికితనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, దాసరి లక్ష్మి, తిరువీదుల మురళీ దేవి, నరహరి సహా పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాపారుల మీద జగన్‌రెడ్డి ఉక్కుపాదం

**- నాలుగేళ్లలో వైసీపీ నాయకులు రాబందుల్లా మారారు - డూండీ రాకేష్ -**



**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారుల పై దాడులు, వేధింపుల ను పట్టించు కోకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మౌనం వహించటం వెనుక రహస్యం ఏమిటని టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ ప్రశ్నించారు. విజయవాడ నియోజవర్గంలో వ్యాపారస్తులపై దాడులు జరుగుతుంటే వెల్లంపల్లి ఏం చేస్తున్నాడో సమాధానం చెప్పాలని శుక్రవారం ఒక ప్రకటనలో రాకేష్ అగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గంలో వైసీపీ నేతలే స్వయంగా షాపులు కూల్చి వేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది. వ్యాపారస్థులంటే నీకెందుకంత అంత చులకన జగన్ రెడ్డీ. విజయవాడలో బాకీ తీర్చమని చేనేత వ్యాపారి అడిగినందు కు బట్టలూడదీసి కొట్టడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం. జగన్‌రెడ్డి అండ చూసుకునే అవినాష్ గుప్తా వంటి రౌడీ మూకలు పేట్రేగుతు న్నారు. రుణమాఫీ, సబ్సిడీ రుణాలు సహా పలు సంక్షేమ కార్యక్రమాల తో చంద్రన్న చేనేతలను, వ్యాపారస్థ లను ఆదుకుంటే జగన్ రెడ్డి పన్నుల మీద పన్నులు వేసి వ్యాపారస్థులందరినీ ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వ విధానాలతో వాణిజ్య విభాగం కుదేలైంది. ధర్మవరం చేనేత వ్యాపారులపై దాడి చేసిన అవినాష్ గుప్తాను వెంటనే అరెస్ట్ చేయాలి. వ్యాపారస్థులపై దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పామని డూండీ రాకేష్ స్పష్టం చేశారు.

## భవిష్యత్తకు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం చేపట్టాలి

**- శ్రేణులకు టీడీపీ నేత బేగ్ సూచన**



**విజయవాడ (చైతన్యరథం):** టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్ సూచించారు. ఈ మేరకు విజయవాడలో నిర్వహించిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో బేగ్ మాట్లాడుతూ... పార్టీ మేనిఫెస్టోను డివిజన్లోని ప్రతి గడపకు, ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్నారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు. విజయవాడ అభివృద్ధికి కేశినేని నాని ఎంతో సహకరిస్తున్నారని, ఎంపీ నిధులు కేటయించి పనులు చేపడుతున్నారని అన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సారిపల్లి రాధా కృష్ణ, రాజు సోలాంకి, దనేకుల వెంకట సుబ్బారావు, మారుపిళ్ళా తిరుమలేష్, సుఖసి కిరణ్, నీలం వెంకట నారాయణ, నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు సుఖసి సరిత, డివిజన్ అధ్యక్షులు కమిటీ,క్లస్టర్ ఇన్ చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ పాలనను గద్దెదించే వరకు పోరాటం ఆగదు

**- మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ -**



రాజాం (చైతన్యరథం): భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్రలో భాగంగా మాజీ మంత్రి కోండ్రు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాక్షస పాలనను గద్దెదించే వరకు పోరాటం ఆగదని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ముందుగా రాజాం శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నాయకులతో కలిసి కోండ్రు నిర్వహించారు. అనంతరం బొబ్బిలి రోడ్డులోగల ఆర్సీఎం చర్చి సమీపంలో సభా ప్రాంగణంకు చేరుకొని ప్రజా సమస్యలపై సభాస్థలిలో కోండ్రు ప్రజా సమస్యలపై ప్రసంగించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేంద్రం నిధులను దారిని మల్లించడంతో పాటు గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటి పడ్డాయన్నారు. సీఎం తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం, మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారుచేశారని కోండ్రు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని విమర్శలు ఘుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభ పరిస్థితిలోకి నెట్టి అప్పుల ఊబిలోకి నెట్టరన్నారు. ఏపికి 30వేలకు పైగా భారీ పరిశ్రమలు అని చెప్పి ఉన్నపరిశ్రమలను నిలబెట్టుకోలేక పోతున్నారని రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు మొత్తం పక్క రాష్ట్రాలకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పుడే రైతులకు మళ్ళీ మంచి రోజులు వస్తాయన్నారు. రైతులకు పెట్టుబడులు విపరీతంగా పెరిగి పోయాయని. అయితే గిట్టుబాటు ధరలు రావటం లేదని అన్నారు జగన్ పాదయాత్ర సమయంలో రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని కోండ్రు మండిపడ్డారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని గొడ్డలిపోటునుగా చిత్రీకరించి ఎంపీ అవినాష్ రెడ్డిని కాపాడేందుకు సీఎం జగన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం మాజీ విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన నాటినుంచి రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు దాడులతో విధ్వంసకర పాలనను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం బస్సు యాత్ర చేపట్టి రాజాంలో గల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు కనీస కనీస సౌకర్యాలు అందించలేక కనీస వైద్య సదుపాయం అందించలేక పోతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాజాం పాలకొండ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రాజాం నుండి పొనుగుటివలస మీదుగా పయనమైన నాయకులకు మహిళలు అడుగడుగునా మంగళ హారతులు ఇస్తూ నీరాజనం పలికారు. అలాగే బొద్దూరు గుళ్ళ సీతారాంపురం, సోమరాజు పేట, అంబకండి, ఉంగరాడ మట్ట అలాగే వంగర మద్దువలస డాం సందర్శించి సకాలంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు నీరందించక రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం రాజాం కంచారాం గ్రామంలో టిడ్కో ఇళ్లవద్ద నిలబడి సేల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఇంచార్జి బీబీనాయిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

**- మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి**



ఎమ్మిగనూర్ (చైతన్య రథం): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్ అని మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గంలో.. పెద్దకడుబూరు మండలం, తారాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో.. టీడీపీ జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు అధ్యక్షతన జరిగిన "భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర" కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలను దేశించి కోట్ల మాట్లాడుతూ.. జగన్ పాలన అవినీతిమయంగా మారిపోయిందని మండిపడ్డారు. తన తండ్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించినా.. ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని నిజాయితీగా పరిపాలించామని గుర్తు చేశారు. టిడిపి కార్యకర్తలపై పోలీసులు చేత తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ సర్కారుపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టిడిపి మహానాడు వేదికగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మహిళలకు "మహాశక్తి", యువగళం, అన్న ధాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ ఆరు అంశాల మిని మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.జిల్లా రైతాంగం కోసం తాను రాజకీయ మార్పు కోరి చంద్రబాబు సహకారంతో వేదవతి, గుండ్రేవుల, ఆర్.డి.యస్, కుడికాలువ, ఎల్.ఎల్.సి.అండర్ గ్రౌండ్ పైప్ లైన్ సాగునీటి ప్రాజెక్టులకు జీ.వో.లు తీసుకువస్తే అధికారం చేపట్టిన తర్వాత జగన్ పనులు ప్రారంభించకపోవడం రైతు ద్రోహిగా మిగిలిపోయారని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా.. సీఎంపై ఒత్తిడి తెచ్చే దమ్ము, ధైర్యం జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎక్కడిదన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లా రైతులకు అంకితం చేసి కోట్ల కుటుంబం మాట నిలబెట్టుకుంటుందని జిల్లా ప్రజలకు మారో సారి "భరోసా" ఇచ్చారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. పసుపు జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

### ఓటు అనే ఆయుధంతో

## జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి

**- ఏలూరులో ఇంటింటికి భవిష్యత్తకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన బడేటి చంటి**



ఏలూరు (చైతన్యరథం) : రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఎటువంటి నిబంధనలు, వివక్షతకు తావు లేకుండా ఆరు సంక్షేమ పథకాలతో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తున్న చంద్రన్న హామీల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను పెద్దఎత్తున ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యవంతులను చేసే లక్ష్యంగా ఏలూరులోని ఏడవ డివిజన్ పరిధిలో బడేటి చంటి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న వనరుల ద్వారా సంపద సృష్టించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని, ఆ సంపద ద్వారానే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం చంద్రబాబుకే సాధ్యమౌతుందన్నారు. ధన దాహంతో రాష్ట్రంలోని అన్ని వనరులు దోచుకు తింటున్న సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి.. అధికారంలో ఉంటే అన్ని వ్యవస్థలు నాశనమై పిల్లల భవిష్యత్తు సర్వనాశనం అవుతుందన్నారు. ఇప్పటికే అన్ని వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. సంక్షేమం పథకాల పేరుతో పేదలకు రూ.10 పంచి రూ.90 కొట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో హత్యలు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అరాచకాలు, అక్రమ కేసులు బనాయింపులు తప్ప సాధించింది శూన్యమన్నారు. ప్రజలు తమ మోసాన్ని గుర్తించారని తెలుసుకున్న జగన్.. రానున్న ఎన్నికల్లో అవినీతి డబ్బు, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రం నుంచి జగన్‌ను, వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని, ఓటు అనే అయుధంతో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలి ప్రసాద్, 7వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మారం హనుమంతురావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ రాజా మురళికృష్ణా, పింజార్ల చందు, కూరపాటి శామ్ ప్రసాద్, కొనికి పద్మ, దొండ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపిరెడ్డి కబంధహస్తాల్లో ప్రభుత్వ భూమి

- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అవినీతికి, భూకబ్జాలకు హద్దు లేదు
- ఆర్మీ జవాన్‌కి ప్రభుత్వం కేటాయించిన రెండెకరాల భూమిని మింగేసిన భూ బకాసురుడు
- ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకొని వైనం
- నరసరావుపేట టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట(చైతన్యరథం):** చిలకలూరిపేట రోడ్డులో ఆర్మీ జవాన్ కి ఇచ్చిన రెండు ఎకరాల భూమి సర్వే నెంబర్ 225-బి ప్రభుత్వ భూమిని గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దోచుకున్నాడని నియోజక వర్గ టీడీపీ ఇన్-చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భూకబ్జాల పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవినీతికి అంతులేదు భూకబ్జాలకు హద్దులేదని ఆరోపించారు.ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అనుచరులు నరసరావుపేటలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంటే పల్నాడు జిల్లా కలెక్టర్ ఆర్ డిఓ, ఎమ్మార్వో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాద న్నారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కబంధహస్తాల్లో ప్రభుత్వ భూమి చర చిక్కి ఎమ్మెల్యే గోపిరెడ్డికి కాసుల వర్షం కురిపించే కామ దేనువుగా మారిందన్నారు. చిలకలూరిపేట రోడ్డులో ఆర్మీ జవాన్ కి ఇచ్చిన రెండు ఎకరాల భూమి సర్వే నెంబర్ 225-బి ప్రభుత్వ భూమిని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు ప్రైవేటు భూమిగా దొంగ పత్రాలు సృష్టించి వెంచర్లు వేసి ఎకరం ఐదు కోట్ల చొప్పున రెండు ఎకరాలు 10 కోట్లు అమ్ముకున్నారన్నారు. కలెక్టర్, ఎమ్మార్వో, ఆర్డీవోలు ఎమ్మెల్యే గోపిరెడ్డి భూకబ్జాల పై ఫిర్యాదు చేసిన పట్టించు కోకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. నరసరావుపేట వేణుగోపాలస్వామి దేవాదాయ భూమి 4.25 సెంట్ల భూమిని అక్రమించి లేఅవుట్లు వేశారని ఎమ్మెల్యే డైరెక్షన్లో ప్లాట్ల రూపంలో అనుచరులు అమ్ముకుంటున్నారని అన్నారు. నరసరావుపేట ఈ నాలుగు సంవత్సరాలలో సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని ఐదు కోట్ల చొప్పున అమ్ముకోని నరసరావుపేట భూ బకాసురుడిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి తయారయ్యారని డాక్టర్ చదలవాడ అరవింద బాబు మండి పడ్డారు.ప్రభుత్వ భూమిని అమ్ముకొని వెయ్యి కోట్లు,నాలుగు సంవత్సరలలో లక్ష ట్రక్కులు మట్టి అమ్ముకున్నారని ఇసుక, గంజాయి,గుట్కా,అక్రమ రేషన్ బియ్యంతో వేల కోట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దోచుకున్నారన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న నరసరావుపేటలో ఎమ్మెల్యే భూధందా పై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని భూ అక్రమ దారుల పై కొరడా ఝులిపించి దారిద్రరేఖ దిగువనున్న పేదలకు ప్రభుత్వ భూములు పంచాలన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు పాల్గొన్నారు.

---

## విదేశీ గడ్డపై పులివర్తి నానికి అపూర్వ స్వాగతం

- అమెరికా దేశంలోని పెన్సిల్వే నియాలో నానికి స్వాగతం పడుతున్న తానా నిర్వాహకులు



**తిరుపతి (చైతన్యరథం):** తానా నిర్వహకుల ఆహ్వానంతో ముఖ్య అతిధిగా అమెరికాకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి విదేశీ గడ్డపై అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. అమెరికా ఫిలదెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో జరిగే ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభల్లో పాల్గొనేందుకు నాని ఫిలడెల్ఫియాకు చేరుకున్నారు.తానా ప్రతినిధులు అయనకు భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. విదేశాలలో తెలుగుదేశం పార్టీకి ఎంత అభిమానం ఉందటం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని నాని అన్నారు.విదేశాలలో నివాసమున్న తెలుగు వారంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. టిడిపి విజయానికి అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎన్నారైలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి చేసిన సాంకేతిక విద్యతో తాము ఈ స్థితికి చేరుకున్నామని గుర్తు చేశారు. తమకు ఉజ్వల భవిష్యత్తు కల్పించిన చంద్రబాబు నాయుడుని తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలని తామెంతో తపన పడుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం తామంత కలిసి కృషి చేస్తామన్నారు.తమ ఆహ్వానం మన్నించి అమెరికా దేశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

---

## ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న గౌరు చరితరెడ్డి



**పాణ్యం(చైతన్యరథం):** ఇంటింటికీ తిరిగి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పాణ్యం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి పంపిణీ చేశారు. పాణ్యంమండలం నెర్వాడ గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన నేరవాడ గ్రామం లో ఇంటింటికీ తిరిగి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను ప్రజలకు అందించి, మొదటి విడత మేనిఫెస్టో పథకాల్ని వివరిస్తూ,వచ్చే ఎన్నికల్లో టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది.చంద్రబాబు వస్తే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని,యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని,ఈ మొదటి విడత మేనిఫెస్టోలో ప్రజలందరికీ లబ్ధి పొందే పథకాలు చంద్రబాబు ప్రకటించడం మన అదృష్టమని గౌరు చరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరవాడ గ్రామ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

## భీమడోలులో క్లస్టర్ల వారీగా ఓటర్ల పరిశీలన

- ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు -



**భీమడోలు (చైతన్యరథం) :** భీమడోలు కాంపు కార్యాలయంలో జరిగిన క్లస్టర్ నెం-5 సమావేశంలో బూత్‌ల వారీగా ఉన్న ఓట్లర్లు పరిశీలన, మదింపుపై పలు సూచనలు చేసిన ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్య క్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిరిబత్తిన వీర వెంకట సత్యన్నారా యణ, దూసనపూడి పుల్లయ్య నాయుడు, షేక్ మీరా, కరణం పెద్దిరాజు, పైడిమాల యుగంధర్, శేషాపు శేషగిరి, పోనేటి లక్ష్మణ్, పడాల నాగేశ్వరరావు, కొండేటి రమేష్, ఆదిరెడ్డి సత్యన్నారాయణ, కమ్మ పద్మ, దూబా రమణ, దుంగా రమణ, బూర్ల రామకృష్ణ, కాటోతుల సోమేశ్వర రావు, దుద్దేపూడి శ్రీను, చిట్టిరాజు మరియు క్లస్టర్ 5కు సంబంధించి బూత్ ఇంచార్జులు, ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ప్రభుత్వ తీరుకు నిరసనగా..

# 500 కేజీల టమోటాలు పంపిణీ చేసిన బుద్ధా వెంకన్న

విజయవాడ (చైతన్యరథం): తాను అధికారంలోకి వస్తే రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన జగన్... ఆ హామీని తుంగలో తొక్కి నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటేలా చేశారని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మండిపడ్డారు. రాష్ట్రంలో రోజు రోజుకు టమోట ధరలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో ప్రభుత్వం స్పందించిన సబ్సిడీలో టమోట విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ తీరుకు నిరసనగా 500 కేజీల టమోటాలను ప్రజలకు పంపిణీ చేశారు. శాకాహార వంటకాల్లో ప్రధానంగా ఉపయోగించే టమోట కిలో ప్రస్తుతం రూ.140 వరకు ధర పలకడం గతంలో ఎన్నడూ చూడలేదని, ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న కాస్త




పంటను కాపాడి... దళారుల పాలు కాకుండా ప్రజలకు సబ్సిడీపై టమోటను అందించాలన్నారు.

## ఏళ్ల తరబడి ఉన్న ఓట్లను తీసేయడం దారుణం



- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్

విజయవాడ (చైతన్యరథం): ఏళ్ల తరబడి ఓటు హక్కును వినియోగించుకున్న వారి ఓట్లను ఈ వైసిపి ప్రభుత్వం తీసివేయడం దారుణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవ నీతం సాంబశివరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్‌లు అన్నారు. టీడిపి సెంట్రల్ కార్యాలయం నందు 60,63 వ డివిజన్‌ల యూనిట్ ఇన్చార్జిలకు, భూత్ ఇన్చార్జిలకు ఓటర్ వెరిఫికేషన్ పట్ల మరియు హౌస్ మ్యాపింగ్ పట్ల అవగాహన కార్యక్రమం, సింగ్ నగర్ టిడిపి సెంట్రల్ నియోజక వర్గ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నవనీతం సాంబశివ రావు, ఘంటా కృష్ణమోహన్‌లు పాల్గొని మాట్లాడుతు.. ఒక క్రమ పద్ధతిలో ఓటర్ లిస్టు ఇవ్వకుండా ఇష్టానుసారంగా బూతుల మార్పిడి చేసి ఇవ్వటం అనేది సరైనటువంటి చర్య కాదని తక్షణమే ఈ సెంట్రల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ఓటర్ లిస్టు ప్రజలకు అందుబాటులో ఉండేటు వంటి విధంగా, అర్థమయ్యేలా, బూత్ కమిటీ కన్వీనర్ల పేర్లను కూడా ప్రకటించి వారు బాధ్యతగా వ్యవహరించి ఇంటింటికి తిరిగి ప్రజలందరికీ వారికి ఓటు ఉందో లేదో చూసి, ఓటు లేనటువంటి వారికి తక్షణమే ఓటు హక్కును నమోదు చేయాలని వారు కోరారు. ఓటు హక్కు రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన ఒక గొప్ప అవకాశం అని, ఆ హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకో వాలని తెలియజేసారు. ఈకార్యక్రమంలో కంచి ధనశేకర్, బత్తుల కొండ,లబ్బా వైకుం ఠం ,మల్లేశ్వరరావు,పెద్ది శ్రీను, గౌస్ బాషా, బిరుదు పార్థు, బెజవాడ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అప్పు చెల్లించమని అడిగితే నేతన్నలపై దాడి చేస్తారా?

మండిపడ్డ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు



అమరావతి (చైతన్యరథం): దేశంలో అందరికి అన్నం పెట్టేది రైతున్న అయితే... మన మానం కాపాడే బట్టలు నేసే వ్యక్తి నేతన్న అని అలాంటి నేతన్న పట్ల వైసీపీ నాయకుడు అవినాష్‌గుప్తా అసభ్యకరమైన రీతిలో దాడికి పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తీసుకున్న అప్పు చెల్లించ మని కోరిన ధర్మవరం చేనేతలు శశి, ఆనంద్‌లను బట్టలు ఊడతీయించి కొట్టడం, వారి పట్ల నీచంగా ప్రవర్తిం చడం యావత్తు చేనేత జాతికి జరిగిన అవమానమన్నారు. దాడికి ప్రతిదాడి చేయడం పెద్ద విషయం కాదని, రాష్ట్రంలో 70 లక్షల మంది చేనేత కార్మికులు ఏకమై అన్యాయం జరిగిన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా చేనేతలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేపడతామని చినబాబు హెచ్చరించారు.

# అనంతపురం టీడీపీ అధ్వర్యంలో "ఛలో కలెక్టరేట్"

అనంతపురం (చైతన్యరథం) : పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందాలని, జిల్లాకు పంట నష్టం తక్కువ మంజూరు చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం అనంతపురం జిల్లా టిడిపి నాయకులు "ఛలో కలెక్టరేట్"కు పిలుపు ఇచ్చారు. జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాలో టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాదినేని ఉమామహేశ్వర నాయుడు, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు మరియు రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు తెలుగు రైతు నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. రైతులు భూములు చూస్తే వైసీపీ నేతలకు కనిపించేది రియల్ ఎస్టేట్ వ్యాపారమని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండి పడ్డారు. చలో కలెక్టరేట్‌లో పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... వ్యవసాయాన్ని నాశనం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏం ముఖం పెట్టుకుని జిల్లాకు వస్తున్నారని ప్రశ్నించారు.



జగన్మోహన్ రెడ్డికి భజన చేయడమే విశ్వేశ్వర్ రెడ్డి పని.. అని రైతుల కష్టాలు విశ్వేశ్వర్‌రెడ్డికి పట్టవన్నారు. ఇళ్ల ముందు డ్రైనేజ్ వేయని నేతలు.. ప్రాజెక్టులు కడతారా? కరవుతో పోరాటం చేస్తున్న అనంతపురం జిల్లా రైతాంగం.. ప్రభుత్వం ఇచ్చే రూ.7 వేల రూపాయలకు దేహి అని ఎవరూ ఎదురు చూడరన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుపై మాట్లాడే ధైర్యం లేని వైసీపీ నేతలు జిల్లాకు ఏం చేస్తారు? రైతుల విషయంలో మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉంది. చంద్రబాబు మాత్రమే పంట నష్టపరిహారం, పంటల బీమా ప్రవేశపెట్టారు. వైఎస్‌పై అభిమానం ఉంటే వేరే రకంగా చూసుకోండి.. అంతేకాని తండ్రి పేరు చెప్పుకుని రైతుల ఓట్లు అడగొద్దు."అని పయ్యావుల హితవు పలికారు.

చైతన్యరథం

# వైసీపీ నేత అవినాష్ గుప్తాపై చర్యలు తీసుకోవాలి

▲ పోలీసులకు, ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన మంగళగిరి టీడీపీ చేనేత విభాగం నాయకులు



**మంగళగిరి (చైతన్యరథం):** ధర్మవరం పద్మశాలి చేనేత వస్త్ర వ్యాపారులపై వైసీపీ నేత అవినాష్ గుప్తా పైశాచిక దాడిని మంగళగిరి టీడీపీ చేనేత విభాగం నాయకులు తీవ్రంగా ఖండించారు. సాటి చేనేత విభాగం వారైన గిరిరాజు శశి, కోటం ఆనంద్‌లపై జరిగిన దాడిపై ఆలయ సిల్క్స్ యాజమాని అవినాష్ గుప్తాను విచారించి, కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళగిరి పట్టణ ఎస్.హెచ్.ఓ కు చేనేత విభాగం నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అవినాష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ముందుగా వస్త్ర వ్యాపారులపై దాడిని ఖండిస్తూ మంగళగిరి ఎమ్మెస్సెస్ కార్యాలయం నుంచి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ... బాకీ తీర్చమన్న చేనేత వ్యాపారిని బట్టలూడదీసి కొట్టడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి అండ చూసుకునే అవినాష్ గుప్తా వంటి రౌడీ మూక పేట్రేగుతున్నారని వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సరఫరా చేసిన సరుక్కి డబ్బు అడగటమే చేనేత వ్యాపారులు చేసిన నేరమా అని పశ్నించారు.సాటి చేనేత వ్యాపారులపై దాడి జరిగితే ఆప్కో చైర్మన్‌గా ఉన్న గంజీ చిరంజీవి స్పందించక పోవడం దారుణ మన్నారు. గిరిరాజు శశి, కోటం ఆనంద్ లు గత 15 రోజుల క్రితం విజయవాడ ఆలయ సిల్క్స్ కు సప్లయ్ చేసిన చేనేత వస్త్రాల సొమ్మును అడిగి నందుకు ఆలయ సిల్క్స్ యాజమాని అవినాష్ గుప్తా, వారిని బట్టలు ఊడ దీసి, చిత్రహించలకు గురి చేయడం పేపర్లలో, సామాజిక మాధ్యమా లలో చూసి దిగ్భ్రాంతికి గురయ్యామన్నారు. ఈ కార్యక్రమం లో తమ్మిశెట్టి జానకీదేవి, ఊట్ల శ్రీమన్నారాయణ, కాండ్రు శ్రీనివాసరావు, పొట్లబత్తుల లక్ష్మణరావు, వింజమూరి ఆశాబాల, తీరువీధుల బాపనయ్య, అన్నం నాగబాబు, బట్టు చిదానంద శాస్త్రి, కారం పూడి అంకమ్మరావు, పడవల మహేష్, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, వంగర పెద లక్ష్మయ్య, నందం బాబురావు, బుదాటి శ్రీనివాస రావు, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, దివి వెంకటేశ్వర రావు, వంగర సదాశివరావు, జొన్నాదుల బాలకృష్ణ, వంగర రమేష్, బండారు సీతారామ య్య, జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, వంగర హనుమాన్, సి. హెచ్ రంగారావు, మునగాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం నిషేదం పేరుతో గద్దెనెక్కి మద్యం ఆదాయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్‌రెడ్డి

▼ నూజివీడు శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



**తుమ్మగూడెం (చైతన్యరథం):** జగన్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు స్వస్తి పలికారని, తాగుబోతులను పెంచే సంస్కృతి వైసిపి ప్రభుత్వానిదేనని మద్య నిషేధం పేరుతో గద్దెనెక్కి మద్యం మీద ఆదాయం తో ప్రభుత్వాన్ని నడుపుతున్నాడని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం చాట్రాయి మండలం, తుమ్మగూడెం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం ఇస్తున్న నిధులను సైతం దొడ్డిదారిన జగన్ రెడ్డి తరలించుకుపోతుంటే దానిని ప్రశ్నించలేని అధికార పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నా గ్రామస్తులను తాగుబోతులంటూ పేర్కొనడం అవమానకరమైన చర్య అన్నారు. గ్రామాలలో కనీసం త్రాగునీరు రహదారులను ఏర్పాటు చేయలేక అడిగితే దాడికి దిగుతున్నారని కనీసం నైతిక బాధ్యత వహించడంలేదన్నారు. సమస్యలపై ప్రశ్నించే వారిపై దాడి చేస్తే ప్రతిగా టిడిపి కార్యకర్తలు స్పందిస్తారనీ ప్రజా సమస్యలపై పోరాటానికి టిడిపి ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందన్నారు.టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి ఓర్వలేని వైసిపి నాయకులు ప్రజల దృష్టి మరల్చేందుకు కొత్త వివాదాలను తెరపైకి తీసుకువస్తున్నారు. ఏది ఏమైనా చంద్రన్న ప్రకటిం చిన మహాశక్తి పదకం ద్వారా మహిళలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నార న్నారు. అది చూసే వైసిపి నాయకుల వెన్నుల్లో దడ పుడుతుందని ఎద్దేవా చేశారు.

# బీమా పరిహారం అడిగిన అన్నదాతపై కేసులు పెట్టి వేధించడం సిగ్గుచేటు

▼ ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ ఎం పర్వీన్ తాజ్



**అన్నమయ్య జిల్లా ( చైతన్యరథం) :** నష్టపోయిన పంటకు పరిహారం అడిగిన అన్నదాతలపై అనంతపురం జిల్లాలో కేసులు పెట్టడం జగన్ ప్రభుత్వ అహంకారానికి, రైతు వ్యతిరేక పోకడలకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్ వ్యాఖ్యానించారు. బీమా పరిహారం అడిగిన అన్నదాతలపై కేసులు పెట్టి వేదించడం సిగ్గుచేటున్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో సాగు సబ్సిడీ, గిట్టుబాటు ధరలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం వంటివాటిపై దృష్టి సారించారా? అని ప్రశ్నించారు. రైతులకు ఏ కష్టం వచ్చిన టీడీపీ అండగా ఉంటుందన్నారు. కేసులు పెట్టినందుకు అన్నదాతలకు క్షమాపణ చెప్పి... బీమా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చావిడి కిట్టన్న పట్టా చంద్రమోహన్ రెడ్డి ప్రభాకర మదార్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జోన్ వారీగా నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర అనంతరం సాంబమూర్తి నగర్ వీఎస్‌ఆర్ ఫంక్షన్ హాలు నందు భవిష్యత్ గ్యారంటీ చైతన్య సభ లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు..

### ఆటోనగర్ పేరుతో...

# ఘరానా మోసానికి తెరతీసిన కిలారి రోశయ్య

- సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయ భూములను కొట్టేసేందుకు పక్కా ప్రణాళిక
- వైసీపీ ఎమ్మెల్యే భూదోపిడిపై ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ధ్వజం




**పొన్నూరు (చైతన్యరథం):** నియోజకవర్గ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆటోనగర్ పేరుతో సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయ భూములను కొట్టేసేందుకు పక్కా ప్రణాళికతో దోపిడీకి తెర లేపారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మండిపడ్డారు. శుక్రవారం పొన్నూరులో సాక్షి భావన్నారాయణ స్వామి భూములను పరిశీలించిన అనంతరం నరేంద్రకుమార్ మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాక్షి భావన్నారాయణ స్వామి భూములపై కన్నేసిన ఎమ్మెల్యే పథకం ప్రకారం తన భార్య కిలారు లక్ష్మీసరస్వతిని ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా నియమించారని చెప్పారు. ఆమెను ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా నియమించి వంశపారంపర్య ధర్మకర్తలుగా ఉన్న రాజావారిని కట్టడిచేయటం ద్వారా, భూములు కొట్టేసే పథకానికి రూపకల్పన చేశారని అన్నారు. పక్కా ప్రణాళికతో భూములు కొట్టేసేందుకు పథకం రచించి భారీ దోపిడీకి తెరలేపారని ధూళిపాళ్ళ ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు లీగల్ నోటీసు ఇస్తే ప్రెస్ మీట్ పెట్టి తెలుగుదేశం నాయకులను తిట్టారని, ప్రజల కోసం ఆటోనగర్‌ను సాధిస్తుంటే తెలుగుదేశంపార్టీ అడ్డుపడుతుందని నాడు వైసీపీ నాయకులు ఆరోపించారని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న దోపిడీలకు పొన్నూరు భావన్నారాయణ స్వామి భూములను కొట్టేసే కార్యక్రమం ఒక ఉదాహరణగా నిలుస్తుందన్నారు. మొదటగా 19 ఏకరాల 99 సెంట్ల భూమిని ఆటోనగర్ కోసం ప్రతిపాదిస్తున్నట్లు తీర్మానం చేసిన మాట వాస్తవం కాదా అని నరేంద్రకుమార్ ప్రశ్నించారు. తదనంతరం అందులో 10 ఎకరాల 95 సెంట్లలో ఆటోనగర్ నిర్మించేందుకు ధార్మిక పరిషత్తుకు ప్రతిపాదన పంపగా, ఏపీఐఐసి నుంచి పొన్నూరు ఆటోనగర్ కోసం ఎలాంటి భూసేకరణ ప్రతిపాదన లేని కారణంగా ఆమోదించకుండా తిరస్కరించారని అన్నారు. ధార్మిక పరిషత్ తిరస్క రించిన తర్వాత ఆవిషయాన్ని దాచిపెట్టి భూమి సాగుచేసుకుంటున్న రైతులతో దేవాదాయ అధికారి కార్యాలయంలో ఎంఎల్ఏ, ఈఓ, వైసీపీ నాయ కులు సమావే శమయ్యారని తెలిపారు. భూమి సాగుచేసుకుం టున్న కొందరు ముస్లిం రైతులతో ఆటోనగర్ కోసం మీరు భూమి ఇవ్వాలని, మీరు భూములు ఇవ్వకపోతే మీ వారికి అన్యాయం జరుగుతుందని మభ్యపెట్టి వారిచేత సంతకాలు తీసుకున్నారని ఆయన చెప్పారు. కౌలుదారులతో సంతకాలు తీసుకున్న తరువాత గుట్టుచప్పుడు కాకుండా కొత్త ప్రతిపాదన తీసుకొచ్చి 9 ఎకరాల 4 సెంట్ల భూమిని ప్లాట్లుగా విడగొట్టి పదకొండు సంవత్స రాలకు లీజ్ ఆర్డర్ ఎలా తెచ్చారని ఆయన ప్రశ్నిం చారు. పబ్లిక్ ఆక్షన్ వల్ల భూములు ఇచ్చిన రైతులకు ఎలా న్యాయం చేస్తారని నరేంద్ర కుమార్ ప్రశ్నించారు. పొలాలను వదులుకున్న వారందరిని ఒక్కొకరికి 400 నుంచి 450 గజాలు లీజుకి ఇస్తామని చెప్పారని అన్నారు. పబ్లిక్ ఆక్షన్ చట్ట ప్రకారం వీరికి రాదని తెలిసినా పథకం ప్రకారమే ఎమ్మెల్యే వారిని మభ్యపెట్టి లీజ్ఆర్డర్ తెచ్చారని నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కా ప్రణాళికతో రైతులను మోసం చేసి ఎన్ని రకాలుగా దగా చేయాలో అన్ని రకాలుగా దగా చేశారని అయన అన్నారు. దేవుడు సాక్షిగా భూమిలో ఉన్న రైతులను మోసం చేశారని, 2025 వరకు రైతులకు కౌలు సమయం ఉన్నా ఇంత హడావుడిగా ఈ ప్రతిపాదన తీసుకురావడం వెనుక ఎమ్మెల్యే తన అధికారం ఉండగానే ఆభూమిని కొట్టేసి ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఆశ అందులో కనిపిస్తుందని వివరించారు. ఈ విలేఖరుల సమావేశంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నేరస్థుల్ని పోషిస్తున్న జగన్‌రెడ్డి

- చేనేత కార్మికులపై దాడి జగన్‌రెడ్డి పాలనా వైఫల్యమే
- విజయవాడ దాడి ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- జగన్ చేతకాని తనం వల్లే వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారు
- డిమాండ్ చేసిన తెలుగుదేశం బీసీ నేతలు

**విజయవాడ (చైతన్యరథం) :** నా బీసీలు అంటూ దీర్ఘాలు తీస్తూ, మరోవైపు బీసీల ప్రాణాలు తీస్తున్న వారికి అండగా నిలుస్తున్న దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్ మండిపడ్డారు. రాష్ట్రంలో నేరస్థుల్ని జగన్ రెడ్డి పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. తీసుకున్న వస్త్రాల సొమ్ము ఇవ్వాలంటూ ధర్మవరం నుంచి వచ్చిన చేనేత కార్మికుల బట్టలు ఊడదీసి అధికారపార్టీ నేత దాడి చేయడం యావత్ బీసీలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ నేతల బరితెగింపునకు, జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. ఈ మేరకు విజయవాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ... "సరఫరా చేసిన సరుకు డబ్బు అడగడమే చేనేత కార్మికుడు చేసిన నేరమా? పైగా ఘటన మొత్తాన్ని వీడియో తీయించి ధర్మవరంలోని వ్యాపారులకు, తాను బాకీ ఉన్న ఇతర వ్యాపారులకు పంపించి బెదిరించడం వైసీపీ నేతల నేర ప్రవృత్తికి అద్దం పడుతోందని అన్నారు.బాకీ తీర్చమన్నందుకు తన సిబ్బందితో బట్టలు ఊడదీయించి, కర్రలతో దాడి చేయడం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం. ప్రశాంతంగా ఉన్న విజయవాడను ఏం చేద్దామని అనుకుంటున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న విశాఖ నగరంలో ఎంపీ కిడ్నాప్, ఆ తర్వాత మరో వ్యాపారి కిడ్నాప్‌తో విశాఖలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పుడు విజయవాడలో ఈ స్థాయి అరాచకం చోటు చేసుకోవడానికి ముమ్మాటికీ జగన్ రెడ్డి చేతకాని తనం, జగన్‌రెడ్డి పెంచి పోషిస్తున్న నేరాలే కారణం. వివాదాలకు దూరంగా, ప్రశాంతమైన జీవితం గడిపే చేనేతలపై వైసీపీ నేత దాడికి జగన్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. చేనేతలపై చేయి చేసుకున్న అవినాష్ గుప్తాని అరెస్టు చేయకుండా అధికార పార్టీ నేతలు అండగా నిలవడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు. చేనేత కార్మికులను బట్టలూడదీసి కొట్టి, వారి ఆత్మ గౌరవానికి భంగం కలిగించిన అవినాష్ గుప్తాపై తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. చేనేత కార్మికులకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులను తక్షణమే ఇప్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ నగరాల సాధికార కమిటీ కన్వీనర్ మరుపిళ్ళ తిరుమలేష్ రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి సింగం వెంకన్న రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పీత గోపీచంద్ ఎన్టీఆర్ కృష్ణ జిల్లాల గౌడ సాధికార కమిటీ కన్వీనర్లు పామర్తి కిషోర్ బాబు సొంటి శివ రాంప్రసాద్ తెలుగుదేశం నాయకులు వల్లూరు రాంబాబు దేవరపల్లి అనిల్ పాల్గొన్నారు.



ప్రాంతీయం

చైతన్యరథం

# చైతన్య రథ బస్సు యాత్రకు విశేష స్పందన

- టీడీపీ సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం
- అధికార పార్టీ నేతల అవినీతి ఎండ గట్టడమే లక్ష్యంగా సాగుతున్న కార్యక్రమం
- పిఠాపురంలో విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేసిన వర్మ



**పిఠాపురం (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడిం దని, టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే ఆరు అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించడం శుభసూచకమని పిఠాపురం నియోజక వర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.వి.ఎస్ వర్మ వ్యాఖ్యానించారు.

గత గురువారం పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర విజయవంతం కావడం సంతోషాన్ని కలిగించ న్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు వైసీపీ ప్రభు త్వం చేసే అవినీతి అక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లేం దుకు బస్సు యాత్ర చక్కటి వేదికగా నిలు స్తుంద న్నారు. అధికారపార్టీ నేతల అవినీతి ఎండ గడుతూ వైసీపీ నాయకుల అరాచకాల్ని ప్రజల ముందు ఉంచుతున్నామన్నారు. పిఠాపురంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు చేయని అవినీతి, అక్రమాలు లేవని, ఇష్టానుసారంగా మట్టి అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారని అన్నారు.

కొండలు, గుట్టలు ఇలా దేన్ని వదలని వైసీపీ బ్యాచ్ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లుమల్లు విజయ్ కుమార్, రెడ్డం భాస్కరరావు, అనిశెట్టి సత్యానం దరెడ్డి, కొండేపూడి సూర్యప్రకాష్, జవ్వాది జోగేశ్వ రరావు, దేవరపల్లి రామారవు, సకుమళ్ళ నాగబాబు, కోరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, అల్లవరపు నగేష్, కోళ్ళ బంగారు బాబు, పెచ్చేటి వీరు నాయుడు, షేక్ యాసిన్, వేనుం సురేష్, నుతటి ప్రకాష్, మట్ట గణేష్, అమలదాసు రాంబాబు, తిరుమలరావు, కొళ రాజు, నెక్కల సత్యనారాయణ, కర్నాసుల రాజా, చెల్లూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో వెంకయ్యనాయుడుకి ఘనస్వాగతం పలికిన తానా సభ్యులు

- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు



**న్యూయార్క్(అమెరికా):** తానా(ఉత్తర అమెరికా తెలుగు సంఘం) సభల్లో పాల్గొనేందు కు అమెరికా తరలి వెళ్లిన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి అక్కడి ప్రవాస భారతీయుల నుంచి ఘనస్వాగతం లభించింది. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే తానా సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా న్యూయార్క్ లోని జేఎఫ్‌కే విమానాశ్రయానికి వచ్చిన వెంకయ్యనాయుడుకి పలువురు ఎన్ ఆర్ ఐ సభ్యులు స్వాగతం పలికారు. తానా డైరెక్టర్ వంశీ కోట ఆధ్వర్యంలోని తానా ప్రతినిధి బృందం, మరికొంత మంది ప్రముఖులు విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మన్నవ సుబ్బారావు, గోరంట్ల పున్నయ్య చౌదరి, సామినేని కోటేశ్వరరావు, గంటా పున్నారావు, రాము కోట, రవి రావి, సుబ్రహ్మణ్యం, ప్రసాద్ చుక్కపల్లి, యలమంచిలి జగదీష్, పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న నిత్యవసరాల ధరలు వెంటనే తగ్గించాలి

- పిడుగురాళ్ల పట్టణ , మండల టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**పిడుగురాళ్ల, (చైతన్యరథం):** రోజు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని పిడుగురాళ్ల పట్టణ మరియు మండల టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణ టీడీపీ కార్యాలయం నుండి అంజిరెడ్డి హాస్పిటల్ మీదుగా తిరిగి ఎమ్మార్వో ఆఫీస్ వరకు నిరసన ర్యాలీని చేపట్టి, పిడుగురాళ్ల మండలం తహసిల్దార్‌కి పెరిగిన ధరలను వెంటనే నియంత్రించాలని కోరుకుంటూ వినతిపత్రాన్ని అందజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, వార్డు, గ్రామ స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# గిరిజనుల హక్కులు కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వం

- సమస్యలపై వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న వారిని అడ్డుకున్న పోలీసులు
- సంక్షేమ పథకాలను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- మండిపడ్డ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ

**విజయవాడ (చైతన్యరథం) :** రాష్ట్ర గిరిజన సంక్షేమ కార్యలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణను శుక్రవారం విజయవాడలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మేడా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ యస్టీ సెల్ నాయకులు గిరిజన సమస్యలపై గిరిజన సంక్షేమ కమీషనర్‌కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తుంటే మా నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారన్నారు. ఈ రాష్ట్రంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలు తెలియజేయడం తప్పా అని మేడా రామకృష్ణ ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో గడిచిన నాలుగేళ్లలో గిరిజనులకు నరకం చూపించారన్నారు. రాష్ట్రములో గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని, గిరిజనులకు గతంలో ఉన్నటువంటి రాజ్యంగాబద్ధమైన సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా




గాలికోదిలేసిందన్నారు. ఇప్పుడు కొత్తగా జీవో నెం.52ను తెచ్చి గిరిజనులను వైసీపీ ప్రభుత్వం నట్టేట ముంచుతుందన్నారు. గిరిజనుల హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని 2024లో గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తామని మేడా రామకృష్ణ వెల్లడించారు.

చైతన్యరథం

జిల్లా రైతులకు అన్యాయం చేసి..

# ఏ మొహం పెట్టుకుని వస్తారు?

- సీఎం జగన్ గో బ్యాక్.. అంటూ నినదించిన మాజీ మంత్రి పరిటాల సునీత
- పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద రైతులు, టీడీపీ నాయకులతో కలసి ధర్నా



**అనంతపురం (చైతన్యరథం) :** సీఎం జగన్ గో బ్యాక్... ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి రైతు అంటున్న నినాదం ఇదేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. పంటల బీమా విడుదల చేసేందుకు ఈనెల 8న సీఎం జగన్ కళ్యాణదుర్గం వస్తున్న నేపథ్యంలో టీడీపీ నేతలు పిలుపునిచ్చిన చలో కలెక్టరేట్ విజయవంతమైంది. రైతులకు పంట నష్టపరిహారంలో జరిగిన అన్యాయ్యాన్ని ప్రశ్నిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, నిమ్మల కిష్టప్ప, గుండు మల తిప్పేస్వామి ఇతర ముఖ్య నాయకులు పాలొ ్గన్నారు. ముందుగా గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి.. పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలంటూ ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం చూసి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడితే రైతు ప్రభుత్వం అంటారని... కనీసం వారికి రైతుల కష్టాల గురించి తెలుసా.. అని నిలదీశారు. నాలుగేళ్లలో ఒక్కసాకి కూడా పంట చేతికి తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రతి సారి అకాల వర్షాలు, భారీ వర్షాలతో పంట నష్టపోతున్నారని.. దీనిపై ప్రభుత్వం నామమాత్రంగా కూడా ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వడం లేదని విమర్శించారు. జిల్లాలో ఎంత పంట వేశారు.. ఎంత నష్టపోయారన్నది మీకు తెలుసా అని నిలదీశారు. ఒక ఎకరాలో టమోట పంట సాగు చేయాలంటే 30నుంచి 40వేలు ఖర్చు వస్తుంది.. కానీ మీరు ఇచ్చిన పరిహారం 170రూపాయల అంటే మీకు రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తుందన్నారు. జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశెనగ కూడా వెయ్యి నుంచి 2వేల పరిహారం ఇస్తే ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక ఏడాదిలోనే 1150కోట్లు ఇచ్చామని... ఎప్పుడు పంట నష్టపోయినా జిల్లాలో రైతులను ఆదుకున్నామన్నా రు. నాలుగేళ్లలో ఇన్ పుట్ సబ్సిడీ 111కోట్లు, ఇన్సూరెన్స్ 980కోట్లు ఇచ్చారన్నారు.

తాజాగా పంట నష్టంలో కనీసం 10శాతం కూడా పరిహారం ఇవ్వకుండా.. ఆ మొత్తాన్ని పంపిణీ చేయడానికి జిల్లాకు వస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ ఏ మొహం పెట్టుకుని వస్తున్నారని నిలదీశారు. అందుకే రైతు దినోత్సవం రోజున అంతా జగన్ గో బ్యాక్ అంటున్నారని సునీత అన్నారు.

---

## వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువైంది : కాగిత

- పెడన నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం
- చంద్రబాబును ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలి
- పెడన ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్




**పెడన (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వంలో సామాన్య మానవులకు, మహిళలకు రక్షణ కరువైందని పెడన నియోజకవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు మండలం మల్లవోలు గ్రామం నందు టీడీపీ "భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర" కార్యక్రమంలో పెడన నియోజకవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలు పెద్ద మనస్సుతో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించి అధికారంలో తీసుకురావడానికి సహకరించాలని కోరారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో సామాన్య మానవులకు, మహిళలకు రక్షణ కరువైందని, పెరిగిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, నియోజ వర్గ తెలుగు రైతు అధ్యక్షులు కునపరెడ్డి పెద్దిరా జులు, కాస గాని శ్రీనివాస రావు, బాసం శెట్టి శ్రీను, శయన సోమయ్య, సర్పంచ్ మోహ మ్మద్ రఫీ, గుల్జార్, ఇసుఫ్ బాబు,అంబటి అయ్యప్ప, గంజాల కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయక 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్న నారాయణరెడ్డి



**మార్కాపురం (చైతన్యరథం) :** ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక 'భవిష్యత్తుకు గ్యారంటీ ' కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. గజ్జలకొండగ్రామం, పోతలపాడు గ్రామ మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి లేచి నిలుచొనలేని పరిస్థితిలో ఉన్నా ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక " భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమానికి మార్కాపురం మండలం గజ్జలకొండ పంచాయితీ, తర్లుపాడు మండలంలోని పొతలపాడు పంచాయతీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి సంవత్సర మునకు 15 వేల రూపాయలు అందజేయడం జరుగుతుంది అని, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణం కల్పిస్తామని , సంవత్సర మునకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం గా ప్రతి కుటుంబానికి పంపిణీ చేస్తా మని, వెనుక బడిన వర్గాలకు ప్రత్యేక చట్టం తెచ్చి వారికి రక్షణ కల్పిస్తామని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరిమణులు భారీగా పాల్గొన్నారు .



చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డిపల్లిలో "భవిష్యత్‌కు గ్యారంటీ "కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి మినీ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి మండలంలోని నాయకులు ,కార్యకర్తలు.

చైతన్యరథం

# రాహుల్‌కు దొరకని ఊరట

## శిక్షపై స్టేకి గుజరాత్ హైకోర్టు తిరస్కరణ



అహ్మదాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు విధించిన శిక్షపై స్టే ఇచ్చేందుకు గుజరాత్ హైకోర్టు శుక్రవారం తిరస్కరించింది. దీనిపై రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలో జరిగిన ఒక సభలో రాహుల్ మాట్లాడుతూ దొంగలందరికీ మోదీ అనే ఇంటి పేరే ఎందుకు ఉంటుందని చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేశ్ మోదీ..సూరత్ కేసులో పరువు నష్టం కేసు వేశారు. దానిపై స్థానిక న్యాయమూర్తి రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించారు. చట్టం ప్రకారం, రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష విధించబడినట్లయితే, ఒక ఎంపీ తన పదవికి అనర్హుడవుతాడు. ఆ మేరకు రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేశారు. ఆ కోర్టు తీర్పుపై రాహుల్ సెషన్స్ కోర్టుకు వెళ్లినా ఊరట లభించకపోవటంతో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా అక్కడా చుక్కెదురయింది. రాహుల్ అభ్యర్థనను గుజరాత్ హైకోర్టు తిరస్కరించడంతో రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు కొనసాగుతుంది. ఈ నెల 20 నుండి ప్రారంభమయ్యే వర్షాకాల సమావేశాలలో రాహుల్ తిరిగి పార్లమెంటులోకి ప్రవేశించే అవకాశం లేదు. రాహుల్‌పై నేరారోపణ "న్యాయమైనది, సరైనది, చట్టబద్ధమైనది" అని గుజరాత్ హైకోర్టు పేర్కొంది. రాహుల్ గాంధీపై వినాయక్ వీర్ సావర్కర్ మనవడు వేసిన మరో పరువు నష్టం కేసును గుజరాత్ హైకోర్టు ఉదహరించింది. రాహుల్ గాంధీపై దాదాపు 10 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, సరైన కారణాలు లేకుండానే ఆయన స్టే కోరుతున్నారని హైకోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు కూడా రాహుల్ అభ్యర్థనను తిరస్కరించినట్లయితే, రాహుల్ గాంధీ వచ్చే ఏడాది ఎన్నికలలో పోటీ చేయలేరు. 2024 జాతీయ ఎన్నికలతో సహా రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు వ్యూహాలను ప్లాన్ చేస్తున్న కాంగ్రెస్‌కు గుజరాత్ హై కోర్టు నిర్ణయం భారీ దెబ్బగానే చెప్పవచ్చు.

# త్రిపుర అసెంబ్లీలో రభస

## ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

న్యూఢిల్లీ:త్రిపురలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ ఒకరోజు సస్పెండ్‌చేశారు. అయితే ఆ రోజు తర్వాతవారి సస్పెన్షన్‌ను రద్దు చేశారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన కొద్ది నిమిషాలకే గతంలో అశ్లీలవీడియో చూస్తూ కెమెరాకు చిక్కిన బిజెపి ఎమ్మెల్యే జాదబ్ లాల్ దేబ్‌నాథ్‌పై చర్యతీసుకోవాలని డిమాండ్ చేస్తూ టిప్ర మోతా పార్టీ(టిఎంపి), సిపిఎం,కాంగ్రెస్‌కు విపక్ష సభ్యులు నిరసనలకు దిగారు. నినాదాలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యేపై వివాదంపై చర్చించేందుకు ప్రతిపక్ష నేత అనిమేష్ దెబ్బర్మ వాయిదా తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా స్పీకర్ దానినితిరస్కరించడంతో నిరసనలు వెల్లువెత్తాయి.రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రణజిత్ సింఘా రాయ్ 2023-24వార్షికబడ్జెట్‌ను సమర్పించడం ప్రారంభించినప్పుడు సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. ఎమ్మెల్యేలు గొలుసుకట్టుగా వెల్‌లోకి దూకడం, మరికొందరు టేబుళ్లపై నడవడం వంటి దృశ్యాలు అసెంబ్లీలో కనిపించాయి. అసెంబ్లీ స్పీకర్, బిస్వబంధు సేన్ ఈ గందరగోళం మధ్య ఐదుగురు ఎమ్మెల్యేలు - సుదీప్ రాయ్‌బర్మన్ (కాంగ్రెస్), నయన్ సర్కార్(సిపిఎం), బృషకేతు దెబ్బర్మ,



నందితా రియాంగ్, రంజిత్ దెబ్బర్మ (టిఎంపి)లను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ దేబ్‌నాథ్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ విపక్ష సభ్యులంతా వాకౌట్‌చేశారు. అంతకు ముందు ఈ ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ సెషన్ జరుగుతున్నప్పుడు బిజెపి ఎమ్మెల్యే జాదబ్‌లాల్ దేబ్‌నాథ్ అసభ్యకరమైన వీడియోనుచూస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బిజెపి త్రిపుర రాష్ట్రవిభాగం కార్యదర్శి కూడా అయిన 55ఏళ్ల దేబ్‌నాథ్ దీనిపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తూ తనకు ఫోన్‌కాల్ వచ్చినప్పుడు ఆటోమేటిక్‌గా ఒక సైట్ ఓపెన్ అయిందని, వెంటనే దాన్ని మూసి వేసినట్లు చెప్పారు.



# 18న హాజరు కావాలి

## లైంగిక వేధింపుల ఆరోపణలపై బ్రిజ్ భూషణ్‌కు కోర్టు సమన్లు

న్యూఢిల్లీ: పలువురు అథ్లెట్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ నెల 18న హాజరు కావాలని ఢిల్లీలోని రోజ్ అవెన్యూ కోర్టు శుక్రవారం సమన్లు జారీ చేసింది. నిందితుడిపై విచారణకు తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టు పేర్కొంది. ఆరుసార్లు ఎంపీగా ఎన్నికైన బ్రిజ్ భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు జూన్ 15న లైంగిక వేధింపులు, నేరపూరిత బెదిరింపులు, వేధింపుల ఆరోపణలతో ఛార్జిషీట్ దాఖలుచేశారు. పలువురు మహిళా రెజ్లర్ల ఫిర్యాదు చేసినా, కేసు నమోదు చేయటంలో పోలీసుల మితిమీరిన జాప్యంపై అంతర్జాతీయంగా దుమారం రేపడంతో చివరికి పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుతో పాటు, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కింద నమోదైన మైనర్ రెజ్లర్ చేసిన ఆరోపణల ఆధారంగా సింగ్‌పై మరో ఎఫ్ఐఆర్ దాఖలైంది. సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన ఏడుగురు మహిళా రెజ్లర్లలో ఆమె కూడా ఉంది. నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే తనపై వచ్చిన అన్ని ఆరోపణలను బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఖండించారు. ఆయన పోలీసులకు సహకరిస్తారు, కోర్టునిర్ణయాన్ని గౌరవిస్తారు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సహాయకులు చెప్పారు. అనేక ఒలంపిక్, ఆసియా క్రీడల పతక విజేతలతో సహా రెజ్లర్లు జనవరిలో సింగ్‌కి వ్యతిరేకంగా నిరసన ప్రారంభించారు. అయినా చర్యలు లేక పోవడంపై ఏప్రిల్‌లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనకు దిగారు. వారి ధర్నా శిబిరాన్ని పోలీసులు తొలగించి, అథ్లెట్లను ఈడ్చుకెళ్లి బస్సుల్లో తీసుకెళ్తున్న దృశ్యాలు వైరల్‌గా మారడంతో అగ్రశ్రేణి క్రీడాకారులు, ప్రతిపక్ష రాజకీయ నాయకుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. తాము సాధించిన పతకాలను గంగా నదిలో కలిపే స్తామని కూడా రెజ్లర్లు బెదిరించారు. రెజ్లర్లు హోం మంత్రి అమిత్ షా, తరువాత క్రీడా మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిశారు. ఠాకూర్ హామీ మేరకు నిరసనను విలిపివేశారు.

# ఫలక్‌నుమాలో మంటలు

## ఆరు బోగీలు దగ్ధం

## ప్రయాణికులందరికూ క్షేమం

యాదాద్రి: హౌరా నుంచి సికింద్రాబాద్ వెళుతున్న ఫలక్‌నుమా రైలు (12703)లో శుక్రవారం మంటలు చెలరేగి ఆరుబోగీలు దగ్ధమయ్యాయి. ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ట్రెన్‌లో షార్ట్‌సర్క్యూట్ జరగడం వలన రైలులో మంటలు అలముకున్నాయని భావిస్తున్నారు. ఎస్ 4 బోగీలో మంటలను గుర్తించిన ఓ ప్రయాణికుడు చైన్ లాగడంతో ప్రయాణికులంతా అప్రమత్తమై వెంటనే దిగిపోయారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఎస్ 2,3,4,5,6 బోగీలకు మంటలు వ్యాపించాయి. రైలు సికింద్రాబాద్ వస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. క్షణాల్లోనే రైలు నుంచి దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కప్పేశాయి. మంటల్లో రెండు బోగీలు పూర్తిగా తగులబడిపోయాయి. మంటల్లో 6 బోగీలు కాలిపోయాయి. మంటలను ఫైర్ సిబ్బంది ఆదుపు చేశారు. ఎక్కువ మంది ప్రయాణికులు విశాఖ,



శ్రీకాకుళం జిల్లాలవారే కావడం గమనార్హం. సమాచారం అందుకున్న రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ హుటాహుటిన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు.

పక్క బోగీలకు మంటలు అలముకోవడంతో ఆ బోగీలను రైలు నుంచి తొలగించారు. మిగిలిన బోగీలతో రైలు సికింద్రాబాద్ బయలు దేరింది. కాలిపోయిన బోగీల్లోని ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

చైతన్యరథం

# ఫుకుషిమా ప్లాంట్ నీటి విడుదల ప్రభావం ఉండదు, ఉన్నా చాలా స్వల్పమే

## ఆందోళనకారులకు దక్షిణ కొరియా హామీ

సియోల్: జపాన్‌లోని ఫుకుషిమా అణు విద్యుత్ కర్మాగారం నుండి శుద్ధిచేసిన నీటిని విడుదల చేయటం వల్ల తమదేశానికి ఎలాంటి నష్టమూ కలగబోదని దక్షిణకొరియాకు శుక్రవారం తెలిపింది. జపాన్ నిర్ణయానికి వ్యతిరేకంగా తమతమ దేశంలు పెరుగుతున్న ప్రజల ఆందోళనను తగ్గించే ప్రయత్నంలో భాగంగా దక్షిణకొరియా ఈ ప్రకటన చేసింది.

2011లో జపాన్ తూర్పు తీరాన్ని తాకిన భూకంపం, సునామీ కారణంగా నాశనమైన ఫుకుషిమా అణు విద్యుత్ కర్మాగారంలో పేరుకుపోయిన నీటిని శుద్ధిచేసి ఇన్నాళ్లూ ట్యాంకుల్లో భద్రపరిచి ఉంచారు. ఆ నీటిని విడుదల చేయడానికి అంతర్జాతీయ అణు శక్తి సంస్థ(ఐఏఈఏ) ఈ వారం జపాన్‌కు అనుమతి ఇచ్చింది. కానీ దీనిపై దక్షిణ కొరియాలో ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత, నిరసనలను వెల్లువెత్తుతున్నాయి. ఫుకుషిమా నీరు సముద్రాన్ని, సముద్రపు నీటి నుండి సేకరించిన ఉప్పును కలుషితం చేస్తుందనే భయాందోళనలకు గురిచేసింది. జపాన్ నిర్ణయంపై దక్షిణ కొరియా ప్రత్యేకసమీక్ష నిర్వహించింది. జపాన్ నిర్ణయం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని తేల్చింది. దక్షిణ కొరియా జలాలపై ప్రభావం చూపుతుందా అనే దానిపై దృష్టి సారించిన చేసిన అధ్యయనంలో ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చని, ఉన్నా చాలా స్వల్ప ప్రభావం మాత్రమే ఉండొచ్చని తేలింది. ఫుకుషిమా నుండి పసిఫిక్ మహాసముద్రంలోకి విడుదల చేసిన శుద్ధి చేసిన నీరు కొరియా ద్వీపకల్పం సమీపంలో తిరిగి ప్రసరించడానికి 10 సంవత్సరాల వరకు పడుతుందని తేలింది. శుద్ధి చేసిన ఆ జలాలు తిరిగి వచ్చినప్పుడు సాధారణ సమయాల్లో ఇది సగటు స్థాయిలో సుమారు లక్షలో ఒక వంతు రేడియేషన్ స్థాయిని



ఫుకుషిమా అణు కర్మాగారం నుండి శుద్ధి చేసిన నీటిని విడుదల చేసే జపాన్ ప్రణాళికకు వ్యతిరేకంగా దక్షిణ కొరియాలో ఆందోళనకారుల ప్రదర్శన

కలిగి ఉంటుందని అంచనా వేశారు. అయితే ప్రభుత్వం ఏమి చెబుతున్నప్పటికీ దక్షిణ కొరియాలో ప్రజా వ్యతిరేకత మాత్రం తగ్గటం లేదు. కొంతమంది ప్రతిపక్ష చట్టసభ సభ్యులు నిరసనగా నిరాహారదీక్ష కూడా చేస్తున్నారు. జపాన్ మురుగునీటిని సముద్రంలోకి విడుదల చేయాలనుకుంటోంది, ఎందుకంటే ఇది సులభమయిన మరియు చౌకైన మార్గం అని గత జూన్ 26 నుండి సియోల్‌లోని పార్లమెంటులో నిరాహార దీక్ష చేస్తున్న ఎంపీ వూ వాన్-షిక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2011లో సంభవించిన భారీ సునామీ కారణంగా శీతలీకరణ వ్యవస్థలు మునిగిపోవడంతో ఫుకుషిమా దైచి ప్లాంట్‌లోని అనేక రియాక్టర్లు కరిగిపోయాయి. ఫలితంగా ఏర్పడిన అణు ప్రమాదం చెర్నోబిల్ తర్వాత అత్యంత ఘోరమైనది. దీని శుద్ధి కార్యక్రమం ఒక దశాబ్దానికి పైగా కొనసాగింది. రేడియేషన్ కారణంగా చాలా ప్రాంతాలు ఇప్పుడు తిరిగి తెరుస్తున్నారు. జపాన్ ప్రభుత్వం శుద్ధి చేసిన ద్రవాన్ని సముద్రపు నీటితో కరిగించి, ప్లాంట్ ఉన్న తీరం నుండి ఒక కిలోమీటరు దూరంలో పైపు ద్వారా విడుదల చేయాలనుకుంటోంది. కానీ దక్షిణ కొరియా ఎంపీలు, పౌర సమూహాలు శుద్ధి చేసిన నీటిని లోతుగా భూగర్భంలో పాతిపెట్టడం, ఆవిరి చేయడం వంటి ఖరీదైనవి అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. అయితే గత సంవత్సరం అధికారం చేపట్టినప్పటి నుండి, దక్షిణ కొరియా అధ్యక్షుడు యున్ సుక్ యోల్.. ఉత్తర కొరియా నుండి పెరుగుతున్న అణు బెదిరింపుల నేపథ్యంలో సమీప ప్రాంతీయ భద్రతా సహకారాన్ని కోరుతున్నందున జపాన్‌తో చారిత్రాత్మక పొత్తు కోసం ప్రయత్నిస్తున్నారు.

## ఫిలిప్పీన్స్‌లో రైతులకు భారీగా రుణమాఫీ

మనీలా: ఫిలిప్పీన్స్‌లో రైతులకు భారీగా రుణమాఫీ ప్రకటించారు.ఆ దేశాధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ శుక్రవారం 104కోట్ల డాలర్ల(సుమారు 8,300 కోట్లరూపాయలు)మేర భూమి సంబంధిత రుణాలను మాఫీచేస్తున్నట్లు ప్రకటించారు.దీనివల్ల 60లక్షల మందికిపైగా రైతులకుప్రయోజనం కలగనుంది. 1988 భూసంస్కరణ కార్యక్రమం కింద 30సంవత్సరాల చెల్లింపు నిబంధనలపై భూమిని రైతులకు లీజుకుఇచ్చారు.కానీ సరైనదిగుబడులు లేనికారణంగా రైతులు లీజు మొత్తాన్ని చెల్లించలేక పోయారు. అలాంటి రైతులు చెల్లించాల్సిన ఆస్తి సంబంధిత రుణాలన్నింటినీ శుక్రవారం దేశాధ్యక్షుడు సంతకం చేసిన నూతన వ్యవసాయ విముక్తిచట్టం మాఫీ చేసింది. ఈ భారీరుణాన్ని చెల్లించే స్తోమత ఈ రైతులకులేదని మాకు తెలుసు. కాబట్టీ దానిని ప్రభుత్వం భరించటమే సరైన పని అని అధ్యక్ష భవనంలో జరిగిన కార్యక్రమంలో మార్కోస్ అన్నారు. ప్రభుత్వ బ్యాంకులు జారీచేసిన రుణాలను మాఫీ చేయడంతో మా ప్రజలకు ఆహారభద్రత కోసం మేము చేయగలిగిన ప్రతిదీ చేస్తున్నాము అని ఆయన అన్నారు. 1987లో ఆమోదించబడిన చట్టంప్రకారం, దాదాపు 30లక్షల భూమిలేని రైతులకుదాదాపు ఒక కోటీ 19లక్షల ఎకరాలు పంపిణీచేశారు. ఇది మొత్తం దేశం భూభాగంలో 16 శాతానికి సమానం. రుణాలు రద్దు చేయడంవల్ల 6,10,000 మంది భూసంస్కరణల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని, అయితే ప్రభుత్వంపై 104కోట్ల డాలర్ల భారం పడుతుందని మార్కోస్ చెప్పారు. గత సంవత్సరం ఆయనఎన్నికైన తరువాత, ఫిలిప్పీన్స్ ఉల్లిపాయలు, చక్కెర సహా వ్యవసాయఉత్పత్తుల కొరత,పెరుగుతున్నధరలతో విలవిలలాడింది,అదేసమయంలో ఆహార ప్రధానమైన బియ్యందిగుమతులు కూడాపెరిగాయి.

## టీచర్‌ను బేస్‌బాల్ బ్యాట్‌తో కొట్టి చంపిన యువకుడికి జీవిత ఖైదు



అయోవా: అమెరికాలో టీచర్‌ను బేస్‌బాల్ బ్యాట్‌తో కొట్టి చంపినందుకు విల్లార్డ్ మిల్లర్ అనే యువకుడికి జీవిత ఖైదు విధించారు. 2021లో జరిగిన ఈ నేరానికి సంబంధించి గురువారం తీర్పు వెలువడింది. అయోవాలోని ఫెయిర్‌ఫీల్డ్ హైస్కూల్‌లో స్పానిష్ టీచర్ నోహెమా గ్రాబెర్‌ని విల్లార్డ్ మిల్లర్ బేస్‌బాల్ బ్యాట్‌తో కొట్టి చంపినందుకు జీవిత ఖైదు విధిస్తూ గురువారం జిల్లా జడ్జి తీర్పు చెప్పారు. మిల్లర్ తన 16వ ఏట ఈ నేరం చేశాడు. న్యాయమూర్తి తన నిర్ణయాన్ని వెల్లడించినప్పుడు అతను ఎటువంటి భావోద్వేగాన్ని ప్రదర్శించలేదు. జడ్జి తీర్పు చెప్పిన తరువాత టీచర్ గ్రాబెర్ కుటుంబానికి, తన కుటుంబానికి కలిగించిన బాధకు విల్లార్డ్ మిల్లర్ క్షమాపణలు చెప్పాడు. తాను తప్పు చేసినట్లు అంగీకరించాడు. 66 ఏళ్ల గ్రాబెర్ మృతదేహం ఫెయిర్‌ఫీల్డ్‌లోని చౌటౌక్వా పార్క్‌లో 2021, నవంబర్‌లో కనుగొన్నారు. ఆమె తలకు తీవ్ర గాయమైంది. మిల్లర్, అతని సహచరుడు, జెర్మీ గూడాలే ఈ నేరం చేసినట్లు వెల్లడి కావటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఉపాధ్యాయుని దినచర్యను గమనించి, ఆమె పార్క్‌లో నడిచే సమయంలో మెరుపుదాడి చేశారు. బేస్ బాల్ బ్యాట్‌తో ఆమెను కొట్టి చంపి, ఆమె మృతదేహాన్ని అడవుల్లోకి తీసుకెళ్లి పడేశారు. మిల్లర్ తన తరగతిలో ఫెయిల్ కావడం వల్ల గ్రాబెర్‌పై కోపం పెంచుకుని దాడి చేసినట్లు న్యాయవాదులు తెలిపారు. మిల్లర్ గత ఏప్రిల్‌లో నేరాన్ని అంగీకరించాడు. పెరోల్ అవకాశంతో 30 సంవత్సరాల జీవిత ఖైదును సిఫార్సు చేసిన ప్రాసిక్యూటర్‌లతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. మరో నిందితుడు గూడేల్‌కు ఆగస్టులో శిక్ష ఖరారు కానుంది. అతని నేరారోపణలో భాగంగా, ప్రాసిక్యూటర్లు గూడేల్‌కు పెరోల్ అవకాశంతో 25 సంవత్సరాల నుండి జీవితకాలం వరకు శిక్షను సిఫార్సు చేశారు.

## అమెరికన్ డ్రోన్‌లను వెంటాడిన రష్యన్ జెట్‌లు

వాషింగ్టన్: సిరియాలో ఇస్లామిక్ స్టేట్ జిహాదీ గ్రూప్‌కి వ్యతిరేకంగా చర్యల్లో పాల్గొంటున్న అమెరికన్ డ్రోన్‌లకు రష్యా సైనిక విమానాలు వరుసగా రెండోరోజు గురువారం కూడా వెంటాడి వేధించాయని అమెరికా కమాండర్ తెలిపారు. అమెరికా ఎంక్యూ-9 డ్రోన్‌లు తీవ్రవాద వ్యతిరేక చర్యల్లో పాల్గొంటున్న సమయంలో మాస్కో సైనిక విమాన అనేక అడ్డంకులు కల్పించిందని అమెరికా ఎయిర్‌ఫోర్స్ లెఫ్టినెంట్ జనరల్ అలెక్సస్ గ్రిన్‌కేవిచ్ ఒక ప్రకటనలో తెలిపారు. రష్యన్ జెట్‌లు మంటలతో కూడిన పారాచ్యూట్‌లను డ్రోన్‌లపై జారవిడిచాయన్నారు. ఆ విమానాలు చాలా ప్రమాదకరంగా డ్రోన్‌లకు అత్యంత దగ్గరగా వెళ్లాయి.



ఇందులో పాల్గొన్న అన్ని విమానాల భద్రతకు ప్రమాదం ఉంది" అని అతను చెప్పాడు. ఈ ఏడాది ప్రారంభంలో కూడా నల్ల సముద్రం మీదుగా పని చేస్తున్న డ్రోన్ ప్రొపెల్లర్ ను రష్యా జెట్ విరగ్గొట్టిందని అమెరికా ఆరోపించింది.

చైతన్యరథం

# పులివెందులలో రోడ్డు వేయలేని వాడు, 3 రాజధానులు కడతాడంట..




## ప్రభుత్వం పట్టించుకోక పోవటంతో రైతుల సొంత నిధులతో రోడ్లు